విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం, 30 అక్టోబర్ 2025 — 8 పేజీలు

చిలమకూరు పరిసరాల్లో జూదం

- చాటు మాటుగా మంగతాయి క్రీడ - ఒక్కో రోజు ఒక్కోచోట - నియంత్రణకు నూతన సీఐకి వినతి

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: మండల పరిధిలోని పారిశ్రామికవాడగా గుర్తింపు పొందిన చిలమకూరు పరిసర ప్రాంతాల్లో పేకాట ముఖ్యంగా మంగతాయి జూదం కొనసాగుతున్నట్లు ఆయా ప్రాంతాల ప్రజల ద్వారా తెలుస్తోంది. చిలమకూరు-వామికొండ మార్గమధ్యంలోని రంగసాయిపురం సమీపంలో, చిలమకూరు నుండి పెనికలపాడు గ్రామానికి వెళ్లే దారిలో ఓ మైదాన ప్రాంతం, నిడిజువ్వి గ్రామం నుండి మాలపాడు వెళ్లే దారిలో ఈ జూద క్రీడ నిర్విఘ్నంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఆయా ప్రాంతాల్లోని కంప చెట్లను, గుట్టలను మాటుగా చేసుకొని ఒక్కో రోజు ఒక్కోచోట మంగతాయి జూదం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కాస్త రాజకీయ పలుకుబడి కలిగిన ఓ వ్యక్తి ఈ జూద క్రీడను నిర్వహిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. సదరు నిర్వాహకుడు ఈ ప్రాంతంలోని చిలమకూరు, ఎర్రగుంట్ల, రంగసాయిపురం తదితర ప్రాంతాల నుండి జూదరులను పిలిపించి ఈ ఆటను కొనసాగిస్తున్నారని తెలిసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో అప్పటి పోలీసు అధికారి మంగతాయి జూదరులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు తమదైన శైలిలో తీవ్ర హెచ్చరికలు చేయడం అప్పట్లో ఈ వ్యవహారం చర్చకు దారి తీసింది. అయితే చాటుమాటుగా ఈ వ్యవహారం కొనసాగుతూనే ఉందని పలువురు గుర్తు చేస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం చిలమకూరులో జరిగిన ఓ కార్యక్రమంలో ఒకరిద్దరు చిలమకూరు పరిసరాల్లో మంగతాయి జూదం కొనసాగుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఆ ప్రాంతంలో ఈ వ్యవహారం నడుస్తోందనడానికి వారు ప్రస్తావించిన తీరే అద్దం పడుతోంది.

నూతన సీఐ విశ్వనాథ్ రెడ్డికి వినతి.!

చిలమకూరు పరిసరాల్లో కొనసాగుతున్న మంగతాయి జూదాన్ని తాజాగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన సిఐ విశ్వనాథరెడ్డి చట్టపర చర్యలు గైకొని వాటి నియంత్రణకు కృషి చేయాలని ఈ ప్రాంత వాసులు వినతి చేస్తున్నారు. గతంలో ఈయన పనిచేసిన ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలను సమర్ధవంతంగా నియంత్రించిన దాఖలాలు ఉండడంతో విశ్వనాథ రెడ్డిపై ఈ ప్రాంత వాసులు ఆశలు పెంచుకొని ఉన్నారు. సిఐ స్పందించి చిలమకూరు ప్రాంతంలో కొనసాగుతున్న జూదాలను అరికడతారని ఆశిద్దాం.

ఆస్తి కోసమే జంట హత్యలు: ఎస్పీ

విశాలాంధ్ర-మైలవరం: ఆస్తి కోసమే తండ్రిని తండ్రితో పాటు సహజీవనం చేస్తున్న మహిళలను దారుణంగా కొడుకే హత్య చేసినట్లు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ విలేకరులకు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం జమ్మలమడుగు పట్టణంలో పోలీస్‌స్టేషన్లో డియస్పి వెంకటేశ్వర రావుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లడుతూ 25 తేదీ రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు

..మిగతా 2లో

పీబీసీ రిజర్వాయర్
గేట్లు ఎత్తివేత

విశాలాంధ్ర-లింగాల: మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల ముప్పు నెలకొన్న నేపథ్యంలో, జలప్రవాహం పెరిగే అవకాశం దృష్ట్యా పార్నపల్లె వద్ద ఉన్న పీబీసీ రిజర్వాయర్ గేట్లను బుధవారం తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేశారు. జోగిరెడ్డి మాట్లాడుతూ వాతావరణ శాఖ రాబోయే రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించిన నేపథ్యంలో, ముందుజాగ్రత్త

..మిగతా 2లో

స్టార్టప్ కడప.. యువతకు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ఉద్యోగం అందుకునే స్థాయి నుండి ఉద్యోగాలు అందించే స్థాయికి యువత ఎదగాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం యువతకు స్ఫూర్తిదాయకం అని.. నీతీ ఆయోగ్ జాయింట్ సెక్రటరీ, వైఎస్ఆర్ కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ ప్రశంసించారు. బుధవారం కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో నిర్మణంలో ఉన్న పి-4 “స్టార్టప్ కడప హబ్” సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తోకలిసి కడప ఆకాంక్షిత జిల్లా ప్రాబరీ అధికారి సిద్దార్థ్ జైన్ పరిశీలించారు. అయిన మాట్లాడుతూ.. ఆశించే స్థాయి నుండి శాశించే స్థాయికి ఎదగాలంటే ప్రతిఇంటి నుండి ఒక స్టార్ట్ అప్ ఎదగాలనే ఆయన ఆలోచన ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. అత్యాధునిక వసతులతో రూ.10కోట్లు అంచనా వ్యయంతో స్టార్ట్ అప్ కడప సెంటర్ నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడి రాజరత్నం, ఆకాంక్షిత జిల్లా నోడల్. అధికారి జోయల్ విజయ్ కుమార్, సంబందిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో అవగాహన కల్పించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: గత నెల రోజుల కాలంలో 3.4 మీటర్ల భూగర్భ జలాలు పెరుగుదలలో కృషిచేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపి మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమంలో 9,10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాట్సాప్ ద్వారా ప్రభుత్వము అందించే సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తాసిల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, నీటిపారుదల శాఖ, హౌసింగ్ శాఖ తదితర శాఖల అధికారులు, సిబ్బందితో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పిజిఆర్ఎస్ ద్వారా అందిన సమస్యల పరిష్కారం వాట్సాప్ గవర్నెన్స్ ప్రజల నుండి వివిధ అంశాలపై తీసుకున్న ప్రజాభిప్రాయ సేకరణ వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు అవసరమయ్యే భూసేకరణ రీ సర్వే చిన్న తరహా నీటిపారుదల స్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

..మిగతా 2లో

శనగ సాగుకు వేళాయే..

- ఊరటనిచ్చిన మొంథా
- కలిసొచ్చిన అదును పదును
- ప్రధాన పంటగా పప్పుశనగ

విశాలాంధ్ర-పులివెందుల: ఆరుగాలం శ్రమించే రైతన్నకు ఈసారి ప్రకృతి కొంత మెరుగైన వరంగా మారింది. ఇటీవల మొంథా తుఫాను ప్రభావంతో నేలల్లో తేమ పెరగడం, వాతావరణం అనుకూలంగా మారడంతో రవిసీజన్ పంటలకు అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో రైతులు ప్రధాన పంటగా పప్పు శనగ సాగుపై దృష్టి సారించారు. గతంలో వర్షాధారంపై ఆధారపడి సాగుచేసిన శనగ పంటకు ఇప్పుడు నీటి వసతి అందుబాటులో ఉండటం పెద్ద బలంగా మారింది. ముఖ్యంగా కృష్ణా జలాలు సమృద్ధిగా లభిస్తుండటంతో 90 శాతం రైతులు నీటిపారుదల ఆధారితంగా శనగ సాగు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. 90రోజుల వ్యవధిలోనే దిగుబడి ఇచ్చే ఈ పంట రైతులకు తక్కువ ప్రమాదంతో ఎక్కువ లాభం అందించే పంటగా నిలుస్తుంది. రైతుల ఉత్సాహాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కూడా ముందడుగు వేసింది. రైతుల భారం తగ్గించేందుకు 25 శాతం రాయితీతో విత్తన శనగలను అందజేస్తోంది. తద్వారా రైతులు తక్కువ వ్యయంతో పంట ప్రారంభించగలుగుతున్నారు. విత్తనాలు, నీటి వసతి, వాతావరణం ఈ మూడు అంశాలు ఒకే దారిలో నడుస్తున్నాయి. సరైన సమయానికి వర్షం లేకపోయినా, ఇప్పుడు నేల తడిగా ఉండటంతో శనగ సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. పంట మొదలైన తర్వాత సమయానికి తగినంత ఎండ, చివరిలో చల్లని వాతావరణం ఉంటే శనగ దిగుబడి అంచనాలను మించి ఉండే అవకాశం ఉందని వ్యవసాయ శాఖాధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం కూడా స్పందించి రైతులకు 25శాతంతో రాయితీ విత్తన శనగలను అందజేస్తోంది. ప్రస్తుతం ఈ ప్రక్రియ కొనసాగుతోంది. సాధారణంగా నెలాఖరి లోపు పదును వర్షాలు వస్తే పప్పుశనగ సాగుకు అనుకూలం ఉంటుందని రై తులు తెలిపారు. గడువుకు ముందే పంట పొలా లు పదును కావడంతో ఇక విత్తనం వేసేం దుకు రైతులు సరంజామా సిద్ధం చేసుకు న్నారు. తుఫాను కారణంగా చినుకు లు రా లుతూనే ఉన్నాయని, కాస్త తెరపిస్తే విత్తనం ప్రారంభిస్తామని రైతులు వెల్లడిం చారు. ఈసారి రైతులు ఆశతో, నమ్మకంతో ముందుకు సాగుతున్నారు. ప్రకృతి దయతో ప ప్పు శనగ పంట పుష్కలంగా పండితే, రైతు బతుకులో వెలుగులు నిండే అవకాశం ఉంది.

పెద్ద చెరువు సందర్శన

విశాలాంధ్ర-బద్వేలు: పట్టణంలోని పెద్ద చెరువును కడప జిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరగడంతో, సేఫ్టీ బండ్ పరిస్థితులు నీరు ప్రవహించే మార్గాలు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది కలెక్టర్‌కు వివరాలు అందజేశారు. ప్రజల భద్రత కోసం అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు పరిసరాల్లో శుభ్రత, చెత్త తొలగింపు వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు కలెక్టర్ వెంట ఆర్డిఓ చంద్రమోహన్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బద్వేల్ తహసిల్దార్ ఉదయ భాస్కర్ రాజు, గోపవరం తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-రామసముద్రం: అనారోగ్యంతో తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు తలారి శ్రీనివాసులు బుధవారం మృతి చెందాడు .మండలంలోని నారిగానిపల్లి పంచాయతీ పూలకుంట్లపల్లెకు చెందిన శ్రీనివాసులు సర్పంచ్‌గా అతని భార్య లక్ష్మీదేవి సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించారు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు జునైద్ అక్బర్ శ్రీనివాసులు మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు తెలుగుదేశం పార్టీ మృతుని కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మృతుడు శ్రీనివాసులు భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఏజీపీగా న్యాయవాది రమణ

విశాలాంధ్ర-వాల్మీకిపురం: స్థానిక జూనియర్ సివిల్ జడ్జ్‌కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న రమణను ఏజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని మూరేవాండ్లపల్లెకు చెందిన 1998 నుంచి కోర్టులో న్యాయవాదిగా పనిచేస్తూ గుర్తింపు పొందారు వాల్మీకిపురంలో కోర్టులో దాదాపు మూడేళ్లపాటు ఆయన ప్రభుత్వం తరుపున న్యాయవాదిగా పనిచేయనున్నారు. తాను ఏజీపీగా ఉంటూ ప్రభుత్వం తరుపున, నిరుపేదల పక్షాన న్యాయం చేరేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు ఏజీపీగా బాధ్యతలు చేపట్టిన రమణను తోటి న్యాయవాదులు, స్థానిక తెదేపా నాయకులు అభినందించారు తనకు సహకారం అందించిన ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి కి, తెదేపా సీనియర్ నాయకుడు నిరంజన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-సింహాద్రిపురం: పైపులైన్ లీకేజీలతో గ్రామలలో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఆధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి అధికారులకు ఆమే ఆదేశించారు స్థానిక మండల పరిషత్ కార్యాలయం బుధవారం ఆమె అధికారలతో సమావేశం నిర్వహించారు అనంతరం ఆమె మాట్లాడుతూ శానిటేషన్ పనులను వేగవంతం చేయాలని అన్నారు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు స్వామిత్వ త్వరగతినా పూర్తి చేయాలన్నారు కార్యక్రమంలో ఎంపిడిఓ, శ్రీనివాసులు రెడ్డి, వెంకట్ రాముడు, పంచాయతీ, కార్యదర్శులు, ఇంజినీరింగ్, సర్వే ఆసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వామి నివాస గృహాన్ని నిర్మాణం పూర్తి చేస్తాం

- పరిశీలించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నివాసగృహం 400సంవత్సరాల నాటి గృహమని పెద్దలు కథలుగా చెప్పుకుంటున్నారు. అయితే అప్పటినుండి మరమత్తు పనులు దాతలతో చేస్తూ వస్తున్నారు. 1979లో కొంతమంది దాతలు సహాయంతో వీరబ్రహ్మేంద్ర స్వాములవారి గృహాన్ని మరమ్మత్తు పనులు చేపట్టారని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. అప్పటినుండి చిన్న చిన్న పనులను చేపడుతున్నారని స్వామి నివాసం గృహాన్ని దర్శించుకునేందుకు భక్తులు వస్తున్నారు. స్వామి నివాస గృహాన్ని వివిధ ప్రాంతాల నుండి భక్తులకు ప్రత్యేకంగా దర్శించుకునే వారు. అయితే గత ఐదు సంవత్సరాల నుండి స్వామి నివాస గృహం శిథిలావస్థకు చేరడంతో నివాస గృహంలో దర్శనాన్ని భక్తులకు బావి దర్శనానికి మాత్రమే అనుమతిని కల్పించారు. అయితే మొంథా తుఫాన్‌కు మంగళవారం రాత్రి స్వామి నివాసగృహం గోడలు కుప్పకూలిపోయాయి. వెంటనే పనులను వేగవంతంగా చేయాలని భక్తులకు నివాస గృహానికి దర్శనానికి అనుమతి కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నాలుగు నెలలోపు స్వామి నివాస గృహం పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, దేవాదాయ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్, మల్లికార్జున ప్రసాద్,ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య చారి, బ్రహ్మంగారిమఠం దేవదాయ శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ అధికారులకు నివాస గృహానికి నూతనంగా ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని దాతలు కూడా ముందుకు వస్తున్నారని దేవదాయ శాఖ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అధికారుల నుండి అనుమతి వస్తే దాతలు ముందు కొచ్చి పనులను ప్రారంభించి భక్తులకు దర్శనాన్ని కల్పిస్తామని అధికారులు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ జిల్లాదేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, బ్రహ్మంగారిమఠం తాహశీల్దార్ కార్తీక్, మండల అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి, ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య, దేవదాయ శాఖ ఏఈ శ్రీనివాసులు, బి.మఠం డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్, రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ సాంబశివారెడ్డి, వీఆర్వో సుధాకర్ యాదవ్, టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు, ముడమాల పోలిరెడ్డి, యపురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం ఛైర్మన్ యల్లటూరి సాంబశివరెడ్డి,పూజా శివ యాదవ్, టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి కోసమే జంట హత్యలు: ఎస్పీ

మొదటి పేజీ తరువాయి

తన తండ్రి, పెద్దక్కల దారుణం హత్య చేశారని ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేసుకుని జమ్మలమడుగు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ బాబు విచారణలోకొడుకే హత్య చేసినట్లు ఒప్పుకోవడంతో ముద్దాయి కుడేటి వెంకటేష్‌ను బుధవారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ముద్దాయి నుండి నేరానికి వాడిన మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నమని అన్నారు. ముద్దాయిని విచారించగా డిఫా వెబ్బెట్ ద్వారా సిక్ బో క్యాసినో గేమ్ ఆడటం ద్వారా 30 లక్షలు అప్పు చేయడంతో దిక్కుతోచని స్థితిలో తండ్రి అయిన నాగప్పను పలుమార్లు ఆస్తిని పంచమని అడగగా తీవ్రంగా అవమానపరిచి ఆస్తిని పంచనని చెప్పడంతోనే తండ్రిని తండ్రితో పాటు సహజీవనం చేస్తున్న పాముల పెద్దక్కను హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. ముద్దాయిని గుర్తించి అరెస్టు చేయడంలో ప్రతిభ చూపిన అర్బన్ సిఐని నరేష్ బాబును, ఎస్ఐలు రామకృష్ణ, హైమావతిని ఎస్పీ, డిఎస్పీలు అభినందించారు.

పీబీసీ రిజర్వాయర్ గేట్లు ఎత్తివేత

మొదటి పేజీ తరువాయి

చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం డ్యామ్‌లో 9.2 టీఎంసీల నీరు నిల్వగా ఉండగా, మొత్తం సామర్థ్యం 10.23 టీఎంసీలు అని ఆయన వివరించారు.ఎగువ ప్రాంతాల నుండి ప్రస్తుతం 3వేల క్యూసెక్కుల ఇన్ఫ్లో నీరు వస్తోందిముందుజాగ్రత్త చర్యగా 2 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నాం అని తెలిపారు. “మొంథా తుఫాన్ కారణంగా లోతట్టు ప్రాంత ప్రజల భద్రతే మా ప్రధాన కర్తవ్యం. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ముందుజాగ్రత్తగా గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నాం. అవసరమైతే రిజర్వాయర్ అన్ని గేట్లు ఎత్తివేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాం,”అని తెలిపారు. “రిజర్వాయర్ దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి. నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లకుండా ఉండాలని, అధికారులు జారీ చేసే సూచనలను తప్పక పాటించాలని” అని హెచ్చరించారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడు యమ్మనూరు విశ్వనాథరెడ్డి, టీడీపీ నాయకుడు ధనుంజయ నాయుడు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదలకు వైద్య విద్య దూరం చేయొద్దు

విశాలాంధ్ర-సింహాద్రిపురం: పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ప్రభుత్వ వైద్యశాల కళాశాల ప్రైవేటీకరణ విరమించుకోవాలని వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా బుధవారం నాడు బలపనూరు గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టిందన్నారు కూటం ప్రభుత్వం వెంటనే మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణను ఆపాలని లేని పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో లోమడ హృషి కేశవ రెడ్డి, హిమకుంట్ల కిషోర్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి, రమణారెడ్డి, శివ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల్లో అవగాహన కల్పించాలి: కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం కింద ఎక్కువమంది పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లాలో దాదాపు 3.4 మీటర్ల భూగర్భ జలాలు పెరిగాయని దీనికి కృషి చేసిన నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. రాబోయే ఎండాకాలంలో భూగర్భ జలాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. రీ సర్వే పై సమీక్షిస్తూ మొదటి ఫేజ్ లో చేసిన తప్పులు రెండవ ఫేజ్ లో చేయకుండా చూడాలని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్ లో పురోగతి సాధించాలని ఆదేశించారు. ఆవాజ్ ప్లస్ సర్వే కార్యక్రమాన్ని 5 నవంబర్ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పాస్‌పోర్టు పోయినది

వైయస్సార్ జిల్లా, రైల్వేకోడూరు, పెడపాడు వి.లక్ష్మీగారిపల్లికి చెందిన కొప్పం వెంకట నరసమ్మకు చెందిన K2569118 నెంబరు గల పాసుపోర్టు పోయినది. Date of issue: 17-02-2012, Date of Expiry: 16-02-2022 HYDF03186111 దొరికినచో క్రింది అడ్రస్‌కు తెలుపగలరు. **అడ్రస్:** గోపవరం సావిత్రి W/O గోపవరం రోసిరెడ్డి, 1/50 ఉప్పరపల్లి (పోస్టు) చెన్నూరు మండలం, వైయస్సార్ కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516162.

సెల్ నెం: 9032578267.

అన్నమయ్య జిల్లాను యథాస్థితిలోనే కొనసాగించాలి

- వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాను యథాస్థితిగా కొనసాగించాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాను విభజించే ప్రయత్నాలు ప్రజల్లో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయన్నారు. మరలా రెండుగా విడదీయడం వల్ల భవిష్యత్ లో రాయచోటి జిల్లా కేంద్రం కొనసాగడం ప్రశ్నార్థకమవుతుందన్నారు. పార్లమెంట్ ప్రతిపాదికన జిల్లాల పునర్విభజన జరిగిందన్నారు. అందులో భాగంగా దశాబ్దాలుగా అన్ని విధాలుగా వెనుకబడివున్న రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం అందరికీ సమయోచిత నిర్ణయమేనన్నారు. అన్ని ప్రాంతాలకు సమాన దూరంగా ఉండడం, స్వల్ప కాలంలోనే ఆఫీసులన్నీకూడా ఏర్పాటు కావడం, అన్ని జాతీయ రహదారులు అనుసంధానమై అందరికీ సౌకర్యంగా అలవాటు పడిన జిల్లాగా అన్నమయ్య ఉందన్నారు. ఈ మధ్యన పుంగనూరును కూడా ఇక్కడ విలీనం చేయడం సంతోషకరమేనన్నారు. ఇప్పుడు మళ్లీ మదనపల్లెను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసి నాలుగు నియోజక వర్గాలతో జిల్లా కేంద్రంగా ఏర్పడితే, రాయచోటి, రాజంపేట, కోడూరు నియోజకవర్గాలను కలిపి జిల్లా కేంద్రంగా చేస్తే పనిచేసే కలెక్టర్లకు కానీ, జిల్లాలకు కూడా భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారి, ప్రజలకు ఇబ్బందులను తెచ్చి పెడుతుందన్నారు.

మదనపల్లె పురపాలక సంఘము

ఆర్.ఒ.సి.నెం: 1392/MGF/E1/2025 తేది: 29.10.2025

ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	క్లాస్	నిధులు	టెండర్ ఐ.డి.లు	Esst. మొత్తము
1	1st Class	సాధారణ నిధులు (పనులు)	859520,859682,859535, 859520,859678	రూ.28.18 లక్షలు
2	1st Class	15th FC నిధులు (పనులు)	859537,859671	రూ.16.79 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e-procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం:1

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 28.10.2025 : 11:00 AM, 6:00 PM
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 12.11.2025 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేది : 12.11.2025 : 11.15 AM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు,
మదనపల్లె పురపాలక సంఘము

గుంతలు పూడ్చివేత

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: స్థానిక ముదునూరు రోడ్డులోని పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారిపై ఏర్పడ్డ మోకాటి లోతు గుంతలను బుధవారం మున్సిపల్ అధికారులు పూడ్చి వేశారు. సదరు రహదారి నిర్మాణ సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించని కారణంగా రోడ్డు దెబ్బతినింది. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా మరింత అధ్వాన్నంగా మారింది. వాహనదారులు, స్థానికులు అసౌకర్యానికి గురవుతున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ శేషఫణి స్పందించి గుంతలను కాంక్రీట్ తో పుడిపించారు. ఎన్‌హెచ్ (జాతీయ రహదారి) అధికారులు చేయాల్సిన పనిని మున్సిపల్ శాఖ పూర్తి చేయడం పట్ల కమిషనర్ ను పురవాసులు అభినందిస్తున్నారు.

దీపకాంతులకు వర్షం అడ్డంకి

విశాలాంధ్ర-తొండూరు: దీపకాంతులకు వర్షం అడ్డంకిగా మారింది. మొంథా తుఫాను కారణంగా ఎడతెరిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. కార్తీకమాసం మొదలైనప్పటి నుంచి అటు సూర్యోదయానికి ముందు ఇటు సూర్యాస్తమయం తర్వాత చిరుజల్లులు రాలుతుండటంతో దీపాలు వెలిగించే వీలు లేకుండా పోయింది. కార్తీకమాసం అంటేనే దీపాల వెలుగు అంటారు, తెలుగు నెలల్లో అగ్రస్థానం కార్తీకమాసానిదే అని అంటారు. నెలపొడవునా అటు ఇళ్లపై ఇటు ఆలయాలపై దీపాలు వెలిగిస్తారు. కానీ భక్తుల ఆశలపై వరుణుడు నీళ్లు చల్లాడు. ప్రస్తుతం మొదటి సోమవారం పూర్తయింది.

ప్రత్యేక శిబిరాలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం ఆర్యేవ్యాలీ క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2, 6, 7, 13, 15లు చింతల మడుగుపల్లె, ఇడుపులపాయ, వీరన్న గట్టుపల్లె, కొండ్లవాండ్ల పల్లె, కుమార కాలువలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఓ టు పాముఖ్యత, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత, బాల్యవిహాల ని షేధం, మహిళా భద్రత లింగ వివక్ష వంటి అంశాలపై ఆయా గ్రామ ప్రజలను చైతన్యవంతులు చేసే ప్రక్రియలను కొనసాగించారు. కోఆర్డినేటర్ దీపి, ప్రోగ్రాం ఆఫీసర్లు అయిన పరిపాలనాధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ రత్నకుమారి, కోనప్ప, గోవర్ధన్, సుబ్బరాయుడు, 250విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-సిద్ధవటం: మండలంలోని పెద్దపల్లి, బొగ్గిడివారిపల్లి, నేకనాపురం గ్రామాలలో బుధవారం క్షేత్ర స్థాయిలో పసుపు, చామంతి, కూరగాయల తోటలు పరిశీలించి వర్షం తగ్గిన నేపథ్యంలో నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఉద్యాన అధికారి జయభరత్ రెడ్డి మాట్లాడుతూ పంటల వారీగా సస్యరక్షణ చర్యలు చేపడితే పంటను సకాలంలో రక్షించుకోవచ్చునన్నారు. పసుపు మరియు కూరగాయ పంటలలో చేపట్టవలసిన నివారణ చర్యలు మురుగు నీరు సాధ్య

మైన త్వరగా బయటకి పంపించాలన్నారు. వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు 13:0:45 ఏ 10 గ్రాములు ఫార్ములా-4 ఏ 4 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా కాపర్ హైడ్రాక్సైడ్ ఏ3 గ్రాములు ం స్ట్రెప్టోసైక్లిన్ ఏ 0.1 గ్రాము లీటర్ నీటికి కలిపి మొక్క మొదల్లో పోయాలన్నారు. పైపాటుగా ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రొపికోనజోల్ ఏ 1 ఎం.ల్ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. నేల ఆరిన తర్వాత ఎకరాకు 50 కిలోల యూరియా 40 కిలోల పోటాష్, 250 కిలోల వేప పిండి ఎరువులను వేయాలన్నారు.

యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై హరిహర ప్రసాద్ వివరాల మేరకు పిటిఎం మండలం బూర్లపల్లె గ్రామానికి చెందిన వెంకట్‌రమణ రవణమ్మ దంపతుల కుమారుడు సతీష్ కుమార్(22) ఇంటి వద్ద ఉరి వేసుకుని మృతి చెందాడు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర-తొండూరు: మండలంలోని అగడూరు సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ మద్దిలేటి తెలిపారు. బుధవారం తొండూరు పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ.. అందిన సమాచారం మేరకు జూద స్థావరంపై దాడులు చేయగా ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని రూ.1630ల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరిగితే సమాచారం అందించాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

అనారోగ్యంతో హెడ్‌కానిస్టేబుల్ మృతి

విశాలాంధ్ర-రామసముద్రం: అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మృతి చెందినట్లు రామసముద్రం ఎస్సై రమేష్ బాబు బుధవారం తెలిపారు. రామసముద్రం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ ఉదయం తన నివాసమైన రాయచోటిలో నిద్రలోనే మరణించినట్లు కుటుంబ సభ్యులు ద్వారా సమాచారం అందినట్లు తెలిపారు మృతుడు లక్ష్మీనారాయణకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. లక్ష్మీనారాయణ భౌతికకాయాన్ని జిల్లా ఎస్పీ, డిఎస్పీ, సిఐ పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు తెలిపారు ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటుందని చెప్పారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలో పర్యావరణ పరిరక్షణ ప్రజలందరికీ బాధ్యతని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జ్యోతి అన్నారు. రాయచోటి పట్టణం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు బుధవారం రెడ్డి కాలనీలోని ఎంపీ యూపీ ఉర్దూ స్కూల్ ఆవరణములో మొక్కలు నాటారు. పరిసరాల పరిశుభ్రతలో భాగంగా పాఠశాల ఆవరణంలో రాళ్లు, పిచ్చి మొక్కలు తొలగించారు. ప్రిన్సిపాల్ వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు అన్ని శాఖల అధికారులు మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.

చెట్లు పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి వర్షం అలాగే పలు రకాల పండ్ల ఉత్పత్తి పెరుగుతుందని ఆయన తెలిపారు. అటవీశాఖ అధికారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన పోతుగుంట

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేటలోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావనను శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి వస్త్రము ప్రసాదము అందజేసి సన్మానించడం జరిగింది. రాజంపేట ప్రాంత విషయాల పైన కొత్త జిల్లాలు ఏర్పాటు సమాచారం గురించి, స్థానిక విషయాల పైన కొద్దిసేపు చర్చించడం జరిగిందని పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. వారిని శ్రీశైల దేవస్థానం స్వామి వారి అమ్మవార్ల దర్శనానికి రమ్మని ఆహ్వా

నించడం జరిగిందని, తప్పకుండా వస్తానని సబ్ కలెక్టర్ చెప్పడం జరిగిందని తెలిపారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, ఉద్దండం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మొంథా తుఫాన్‌కు దెబ్బతిన్న అరటి తోట

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని మల్లెపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న లింగాలదిన్నె పల్లె గ్రామానికి చెందిన ఓబుగాని బాల మధు యువ రైతు ఇటీవల రెండు ఎకరాలకు పైగా అరటి తోటను సాగు చేయడం జరిగింది. పంట చేతికొచ్చిన సమయంలో మొంథా తుఫాన్ కారణంగా భారీగా నష్టం జరిగిందని యువ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తాను అప్పో సప్పో చేసి పంటకు పెట్టడంతో అరటి తోట కాపు కొచ్చిన ఆనందంతో ఉన్న యువ రైతు తుఫాన్ వల్ల చేతికి వచ్చిన పంట నష్టం జరగడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. తక్షణమే

ప్రభుత్వం ఆదుకోవాలని నష్టపరిహారం చెల్లించాలని ఆ రైతు వేడుకుంటున్నాడు. అదేవిధంగా మండలంలో అక్కడక్కడ భారీగా వర్షానికి పంట నష్టం జరిగిందని తక్షణమే అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

ఫార్మసీ కళాశాలలో పూల్ క్యాంపస్ డ్రైవ్

- ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత

విశాలాంధ్ర-రాజంపేట: స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో పూల్ క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డి.స్వర్ణలత తెలిపారు. బుధవారం దివిస్ లేబరేటరీ హైదరాబాద్ ట్రైనీ సూపర్వైజర్ అను ఉద్యోగ అర్హతకు నియమకాలు నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణ లత తెలిపారు. ఈ నియామకాలు కంపెనీ హెచ్ఆర్ బృందం అయిన ప్రతాప్, శ్రీహరి అన్నమాచార్య ఫార్మసీ కళాశాలకు విచ్చేసి సుమారు 60 మంది దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను రాత పరీక్ష, మౌఖిక పరీక్ష ద్వారా చివరి దశలో ఐదు మం

దిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల నియామక అధికారి మిస్టర్ నరసింహులు, డాక్టర్ వాసవి దేవి, సుస్మిత, మిస్టర్ వై.ప్రదీప్ కుమార్, ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాలయాజమాన్యం కార్యదర్శి డాక్టర్ గంగిరెడ్డి, కోశాధికారి అభిషేక్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ రామచంద్రారెడ్డిలు అభినందించారు.

వర్షపునీటి మళ్లింపునకు చర్యలు

విశాలాంధ్ర-ఎర్రగుంట్ల: స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జి శివారు సున్నపు బట్టీల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వర్షపు నీటిని మళ్లించేందుకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు తీసుకుంది. ఆ ప్రాంత ఎన్డీఏ కూటమి నాయకులు తుంగ మోహన్ సూచన మేరకు ఈ పనులు జరిగాయి. మున్సిపల్ సిబ్బందితో పాటు మోహన్ అక్కడే ఉండి వర్షపు నీటి మళ్లింపుకు కృషి చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరిహారానికి టిడిపి నేత హామీ

విశాలాంధ్ర-వేంపల్లి: మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న ఇళ్ల యజమానులకు పరిహారం ఇప్పించేందుకు టిడిపి నాయకులు సానే రాహుల్ హామీనిచ్చారు. చక్రాయపేట మండలం నర్సుపల్లి పంచాయతీ పరిధిలోని దేవరగుట్టపల్లి గ్రామంలో రామసుబ్బయ్య, సుబ్బరాయుడు, లక్ష్మిదేవి, గంగులమ్మల పాత మిద్దెలు కూలిపోయాయి. కూలిన ఇళ్లను రాహుల్ బుధవారం పరిశీలించారు. కూలిన

ఇళ్ల విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని బాధితులకు హామీనిచ్చారు.

గంజాయి విక్రేత అరెస్ట్

విశాలాంధ్ర-పెద్దతిప్పసముద్రం: ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న గంజాయిని పిటిఎం పోలీసులు బుధవారం పట్టుకున్నారు. ఎస్ఐ హరిహరప్రసాద్ వివరాల మేరకు బి .కొత్తకోట రోడ్డులో ఉన్న ఓ పెట్రోల్ బంక్ వద్ద నాకాబంది నిర్వహిస్తుండగా అనుమానాస్పద స్థితిలో రావడంతో వాహనాన్ని నిలిపి తనిఖీ చేయగా గంజాయి పట్టుబడింది అన్నాడు. గంజాయిని తరలిస్తున్న ముగ్గురిలో ఒక మైనర్ ఉన్నట్లు ఆయన తెలిపాడు. మదనపల్లికి చెందిన ఫారూఖ్ (29), ముదివేడుకు చెందిన హరీష్(19), మదనపల్లికి చెందిన మైనర్ బాలుడు ద్విచక్ర వాహనంలో గంజాయిని తరలిస్తూ పట్టుబడ్డారు. ద్విచక్ర వాహనం తో పాటు ముగ్గురిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

అపరిశుభ్రంగా ఆర్అండ్బి అతిథి గృహం

- శిథిలావస్థకు చేరిన ఆర్అండ్బి అతిథి భవనం
- డంపింగ్ యార్డుగా మారిన వైనం
- పట్టించుకోని అధికారులు, నాయకులు

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లిలోని ఆర్అండ్బి అతిథి గృహం అపరిశుభ్రతకు అడ్డగా మారింది. రోడ్డు భవనాల అతిథి గృహం శిథిలావస్థకు చేరుకొంది. బ్రిటీష్ కాలం నుంచి కూడా ఎవరైనా నేతలు అధికారులు వీఐపీలు వస్తే నందలూరులో ఉన్న ఒకే ఒక్క విడిది కేంద్రం ఆర్అండ్బి బంగ్లానే, ఒకప్పుడు అధికారులతో వీఐపీ నాయకులతో ఒక వెలుగు వెలిగిన ఈ బంగ్లా నేడు శిథిలావస్థకు చేరుకుంది. పంచాయతీ వారు బంగ్లాలో ఒక ట్రాక్టర్ను పెట్టి అక్కడే చెత్త వేస్తుండడంతో చుట్టుపక్కల గృహాల వారికి దుర్వాసనతో, దోమలతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్అండ్బి అధికారులు అతిథి గృహాన్ని పట్టించుకోక పోవడంతో అపరిశుభ్రత పెరిగిపోయింది. బంగ్లాలోని ఫర్నిచర్ మొత్తం పనికి రాకుండా పోయింది. తాళాలు వేయకపోవడంతో మందుబాబులకు ఇతర అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా ఉండేది. ఆ తర్వాత తాళాలు తీసుకున్న పంచాయతీ వారు బంగ్లాను వాడుకోవడం మొదలు పెట్టారు. అప్పటినుంచి బంగ్లా మొత్తం ఘోరమైన అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఆర్ అండ్ బి బంగ్లా శుభ్రంగా ఉన్న సమయంలో గ్రామంలోని పలువురు వేసవిలో చెట్ల నీడన సేదతీరే వారు. గతంలో ఆర్ అండ్ బి అతిథి గృహం పర్యాటకులకు, అధికారులకు, రాజకీయ నాయకులకు ఉండటానికి సౌకర్యంగా ఉండేది. నందలూరుకు బయటివారు వస్తే అతిథి గృహాన్ని ఆశ్రయించేవారు. ఇప్పుడు అది ఎందుకు పనికిరాకుండా పోవడంతో బయట నుంచి వచ్చి 1, 2 రోజులు నందలూరులో ఉండాలనే వారు అటు కడపకు లేదా ఇటు రాజంపేటకు వెళ్లాల్సిన పరిస్థితి ఇప్పటికైనా ఆర్అండ్బి అధికారులు చొరవ చూపి అతిథి గృహానికి పూర్వవైభం తీసుకురావాలని మండల వాసులు కోరుకుంటున్నారు.

సౌకర్యాలు కల్పించాలి

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు సౌమ్యనాథ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి విడిది సౌకర్యం లేదు ఆర్అండ్బి అతిథి గృహాన్ని ఆధునీకరిస్తే సౌకర్యంగా ఉంటుంది.

- పఠాన్ కరీముల్లా ఖాన్, మండల కోఆప్షన్ సభ్యులు, నందలూరు

టిడిపిని ప్రజల్లో చులకన చేస్తే కఠిన చర్యలు

- రాజంపేట టీడీపీ ఇంచార్జ్ చమర్తి

విశాలాంధ్ర-సుండుపల్లె: కొందరు వైసీపీ నాయకులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను ప్రజల్లో చులకన చేసే కఠిన చర్యలు తప్పవని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్రాజు పేర్కొన్నారు. బుధవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో దేవుని మన్యం భూముల్లో బిల్డింగులు కట్టి ప్రభుత్వానికే బాడుగలకు ఇవ్వడం, విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేయడం జరుగుతోందని గతంలో 426 సర్వే నెంబర్ లోని భూమి 9ఎకరాలలో మూడు ఎకరాల 59 సెంట్లు కృష్ణయ్య వారసుల పేర్ల పైన ఉందని, ఎటువంటి ఆధారాలు లేకుండా దొంగ రికార్డులు సృష్టించి, తిరుమలరెడ్డి రామ్మోహన్ రెడ్డి డీకేటీతో సంబంధం లేకుండా ఎకరా 25 సెంట్లు పట్టా చేయించుకున్నారు. కుమారుడు ఆదినారాయణ సమాచార హక్కు చట్టం కింద అడగగా నిజాలు బట్టబయలు అయ్యాయని అన్నారు. సుండుపల్లె తాహసిల్దార్ ఈ విషయంపై జాయింట్ కలెక్టర్ కు కూడా ఇచ్చారన్నారు. ఇక మిగిలిన రెండు ఎకరాల 59 సెంట్లు కృష్ణయ్య వారసులలో శీను ఉలవ చల్లినట్లు చెప్పారన్నారు. టిడిపి పార్టీకి చెందిన వ్యక్తులుగా స్వయంగా నేనే పరిశీలించడం జరిగిందని దీనిపై పూర్తి విచారణ చేయించి గతంలో ఎవరికి చెంది ఉంటే భూమిని వారికే ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కల్లె రెడ్డప్ప, క్లస్టర్ ఇంచార్జ్ మాజీ ఎంపిటిసి మోహన్ బాబు నాయుడు, ఎల్విం రమణ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, శివకుమార్ నాయుడు, శివరాంనాయుడు, సింగల్ విండో ప్రెసిడెంట్ బెల్లాల రమణయ్య, తిమ్మసముద్రం సింగల్ విండో రామనాథరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రమౌళి, సురేష్, సుబ్బరామయ్య, మేకల మాభాష, సురేష్ నాయుడు, కిరణ్ కుమార్ నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడులు పాల్గొన్నారు.

చేతికిందాల్సిన వరి నేలకొరిగింది

విశాలాంధ్ర-సుండుపల్లె: మొంథా తుఫాన్ ధాటికి వరి రైతులను అతలాకుతలం చేసింది. గత నాలుగు రోజులగా కురిసిన అతి భారీ వర్షానికి చేతికందాల్సిన వరి పంట నెలకొరతడంతో రైతుకంట కన్నీరు మిగిలిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఎనిమిది వందల యాభై ఎకరాల పైచిలుకు వరి రైతులు,వారిపంట సాగు చేశారు.అయితే రైతులు ఈ ఏడాది విరివిగా కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు ప్రాజెక్టులు నిండుకుండల తొనికిసలాడుతున్నాయి అని ఆనందపడేలోపే మొంథా తుఫాన్ రూపంలో తుడిచిపెట్టుకుపోయినట్లు చేతికంచి వచ్చిన వారిపై అంతా నేలకొరిగి పోవడంతో రైతు కంట కన్నీరే మిగిలింది. మండల వ్యాప్తంగా 60 ఎకరాలకు పైగా వరి పంట నష్టపోయినట్టు మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

వెంకటాపురం చెరువుకు గండి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: తుఫాను ప్రభావం వల్ల పోరుమామిళ్ల ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురిశాయి. మండలంలోని వెంకటాపురం చెరువుకు భారీగా వరద నీరు చేరింది. గత కొన్నేళ్లుగా నీరు లేక ఒట్టి పోయిన చెరువుకు బుధవారం గండి పడింది. తక్షణమే విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు యుద్ద ప్రాతిపదికన మిగతా శాఖల అధికారుల సమన్వయంతో గండి పూడిపించి సమస్య పరిష్కారం అయ్యేందుకు కృషి చేశారు. తక్షణమే స్పందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులకు వెంకటాపురం ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బ్రౌన్ జయంతి నిర్వహణ నిర్ణయం అభిలషణీయం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: తెలుగు సూర్యుడు సిపి బ్రౌన్ జయంతిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి తలపెట్టడం అభిలషణీయమని ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం కడప జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎన్. ఈశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సిపి బ్రౌన్ తన జీవితాన్ని జీతాన్ని తెలుగు భాషా సేవకు అంకితం చేశాడని, విదేశీయుడైనపటికీ తెలుగు భాషా సాహిత్యాల సేకరణలో, పరిష్కరణలో, ముద్రణలో తీసుకున్న చొరవ అనితర సాధ్యమని అన్నారు. సిపి బ్రౌన్ పునుకోకుంటే విశ్వకవి వేమన మనకు లభించే వాడు కాదని, పురాణ సాహిత్యంతో పాటు అనేక ప్రబంధాలను ఆయన సేకరించి ముద్రణకు సిద్ధం చేయించాడని, తన జీతంలో నుంచి పరిష్కర్తలకు గౌరవ వేతనాలు చెల్లించిన మహనీయుడని కొనియాడారు. సి పి బ్రౌన్ సేవలను నేటి తరానికి తెలియ చెప్పాల్సిన బాధ్యత తెలుగు వారిపై ఉందన్నారు. నవంబర్ 10న సిపి బ్రౌన్ జయంతిని పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు వివిధ దశల్లో నిర్వహించాలని, ముఖ్యంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి సిపి బ్రౌన్ గొప్పతనాన్ని తెలియచెప్పే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సిపి బ్రౌన్ జయంతి నిర్వహణలో అరసం పాలుపంచుకుంటుందని తెలిపారు.

మండలంలో మొంథా తుఫాన్ ఎఫెక్ట్

విశాలాంధ్ర-సిద్దవటం: మొంథా తుఫాన్ కారణంగా పడిపోయిన వరి, మినుము పంటలను ఊటుకూరు వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ డాక్టర్ కే. సునీల్ కుమార్, డాక్టర్ మాధురి, డాక్టర్ యాస్మిన్, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ అంకయ్య కుమార్, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణ ప్రియలు బుధవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ మండలంలోని టక్కోలు, ఖాజీపల్లి, దేగనవాండ్లపల్లి, లింగంపల్లి, కడపాయపల్లె గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పంట పొలంలో పడిపోయిన వరి కంకుల నుంచి గింజలు మొలకెత్తకుండా 50 గ్రాములు కల్లు ఉప్పు ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభాకర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: మండలంలో బాలపల్లి ఫారెస్ట్ పరిధిలోని బాలిరెడ్డిపల్లి, కుక్కల దొడ్డి ప్రాంతాలలో ఏనుగులు, అడవి పందుల వలన నష్టపోయిన రైతులకు బుధవారం బాలపల్లి ఫారెస్ట్ ఆఫీసర్ లక్ష్మీపతి అధ్వర్యంలో ముక్కావారిపల్లిలోని కార్యాలయంలో నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి రైతులకు కె.శ్యామలకు (బాలిరెడ్డిపల్లి) 38,400 రూపాయలు, కె.వెంకటరమణకు (బాలిరెడ్డిపల్లి) 38,400 రూపాయలు,బండి వడ్డపూర్ణమ్మకు 60,000 రూపాయలు (కుక్కల దొడ్డి) పరిహారం కింద చెక్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రైతులకు, ఉద్యాన పంటలను సాగుచేసే రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. అడవి జంతువుల వలన నష్టం జరిగితే తక్షణం రెవిన్యూ, ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకుపోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బాలపల్లి ఎఫ్ఆర్ఓ లక్ష్మీపతి, ఫారెస్టర్ ఎం. బాలచంద్రుడు,డిఆర్ఓ చంద్రకళ, ఎఫ్ బిఓ ఆర్ సుబ్బలక్ష్మి,భాధిత రైతులు పాల్గొన్నారు.

మొంథ తుఫాన్ వలన నీట మునిగిన పంటలు

- పరిశీలించిన సిపిఐ బృందం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: తుఫాను వలన దెబ్బతిన్న, పంటలకు ప్రతి ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్, పంట పొలాలు తోడ లోతు నీళ్లలో మునిగిపోయిన వరి పంట పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని వర్రీ రైతులు పూర్తిగా, వర్షపు నీళ్లకు మునిగిపోయి మొలకెత్తడం, అర కొర్ర వర్రీ పంట కోసుకున్న రైతులు, మగ్గిపోవడం, కుళ్లిపోవడం, పంట కొనుగోలు చేసే వారు కరువైనారు. అలాగే రైతులకు పంట నమోదు సచివాలయం సిబ్బంది చేయకపోవడం, మాకు చదువు రాని వాళ్లం ,తెలియక చేయక పోవడం జరిగినది , రైతులు లబోదిబోమని ఆవేదన చెందుతున్నారు వెంటనే రైతులు ఇబ్బందులను కూటమి ప్రభుత్వం గుర్తించి నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపరిహారంగా నలభై వేల రూపాయలు అందించాలని వారు అన్నారు.అదేవిధంగా కాశి నాయన మండలం లోని, వడ్డమాను ,చిన్నాయ పల్లె,, గ్రామాలలో ఉల్లి రైతులు తీవ్ర ఇబ్బంది పడ్డారు,, అలాగే సావిశెట్టిపల్లె గ్రామంలో ఎస్సీ కాలనీలకు చెందిన 42 కుటుంబాలు ఇల్లు కూలిపోవడం జరిగింది వారికి పక్కా గృహాలు కట్టించాలని ,, అరటి రైతులు,ను, ఆదుకోవాలని,, కలసపాడు మండలంలో టమోటా ,వరి పంటలు, మొక్కజొన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నదం,బి కోడూరు మండలంలో ఇల్లు కూలిపోవడం, పంటలు దెబ్బ తినడం జరిగింది వెంటనే అధికారులు అప్రమత్తమై నియోజకవర్గంలోని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 40,000, దెబ్బతిన్న ఇండ్లు, యజమానులకు నష్టపరిహారం అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ ఏరియా సమితిగా అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ససమాల , పిరయ్య,, రైతులు గాలి ప్రసాద్, బాలాజీ, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, హాసన్ వల్లీ పాల్గొన్నారు.

శ్రీ సాయి విద్యాసంస్థల అధినేతకు ప్రతిష్ఠాత్మక భారత్ ఎక్సలెన్స్ అవార్డు

విశాలాంధ్ర-రాయచోటి: విద్యా ప్రదాతగా, ఆలయాల జీర్ణోద్దారకుడిగా విశేష సేవలందిస్తున్న శ్రీసాయి విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కెపివి.సుబ్బయ్య ప్రతిష్ఠాత్మక భారత్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా శ్రీసాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల, జూనియర్ కాలేజ్, ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును వెలుగులు నింపిన సుబ్బయ్య సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రదానం చేయడం గర్వకారణమని తెలిపారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు దేశ విదేశాలలో ప్రభుత్వ ప్రైవేట్, సాఫ్ట్వేర్, వ్యాపార రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలు సంపాదించడం ఆయన దూరదృష్టి ఫలితమని పేర్కొన్నారు. సాంకేతిక విద్యా రంగంలో ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ, ఈ అవార్డును ఏఐసీటీఈ చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, జేఎన్టీయూ కాకినాడ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ చేకూరి శివరామకృష్ణ ప్రసాద్, బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ గణేష్ సంయుక్తంగా ప్రదానం చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వెంకట రమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు సుబ్బయ్యకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

భూమి కాపాడాలని వినతి

విశాలాంధ్ర-గాలివీడు: నూలివీడు గ్రామానికి చెందిన ఆవులకుంట కృష్ణ ఆనందమ్మ భూమి వివాదంపై ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఓర్సు వీర భాస్కర్‌తో కలసి తాసీల్దార్ భాగ్యలతకు వినతిపత్రం సమర్పించారు. సర్వే నంబర్ 2446లోని 1.30 ఎకరాల భూమిపై కొంతమంది అక్రమంగా కబ్జా చేసి తరచూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. తక్షణమే ఆ భూమి రీ-సర్వే చేసి న్యాయం చేయాలని అధికారులను కోరారు.

మద్యం సేవించి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామాపురం: మద్యం సేవించి లక్ష్మీనారాయణ(62) మృతి చెందినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి మండలంలోని రాచపల్లి పంచాయతీ ఎగువ ఉప్పరపల్లికి చెందిన టేకూరి లక్ష్మీనారాయణ తాగుడుకు బానిసై మంగళవారం రాత్రి అతిగా మద్యం సేవించి ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించి మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్కూల్ సమీపంలో కిందపడడంతో తలకు బలమైన దెబ్బ తగిలి మృతి చెందినట్లు ఆయన తెలిపారు. బుధవారం తెల్లవారుజామున మండల కేంద్రానికి వచ్చే వ్యక్తులు మనిషి పడిపోయినది గుర్తించి చూడగా అప్పటికే మృతి చెంది ఉండడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

జిల్లా స్కౌట్స్ అండ్ గౌడ్స్ యూనిట్ లీడర్‌కు పురస్కారం

విశాలాంధ్ర-కడప వైవీయూ: భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ కార్యాలయం వారు రోబోటిక్స్/ ఏ.ఐ, స్టెమ్, యు.ఈ.పి పై జాతీయ స్థాయి వర్క్ షాప్‌ను కర్ణాటక రాష్ట్రంలోని దక్షిణ కన్నడ జిల్లాలో ఆళ్వాస్ విద్యాసంస్థ నందు వారం రోజుల పాటు ఏర్పాటు చేశారు. దేశ స్థాయి అన్ని రాష్ట్రాల నుంచి యూనిట్ లీడర్స్, రోవర్స్, రేంజర్ పాల్గొని వివిధ అంశాలపై పోటీ పడటం జరిగినది. అందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, కడప జిల్లా నుంచి యూనిట్ లీడర్ అహమ్మద్ సగినాల పాల్గొని దేశ వ్యాప్తంగా పోటీ పడి చక్కటి ప్రతిభ చూపించి విజయం సాధించినందున జాతీయ కార్యాలయ అతిథులు మధుసూదన్ ఆవల, షిండీయ ఎల్.ఓ.సి అనలేంద్ర శర్మ, కృష్ణ స్వామి, ప్రతీమ కుమార్, ఛటర్జీ, భారత్ రాజ్, దక్షిణ కన్నడ జిల్లా యం.పీ కెప్టెన్ బ్రిజేష్ చౌటా, ఆళ్వాస్ సంస్థల అధినేత మోహన్ ఆళ్వా, వివేక్ ఆళ్వా, రాష్ట్ర ఎస్.ఓ.సి ప్రభాకర్ భట్టు చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకోవడం అందుకున్నారు. అంతేకాకుండా వర్క్ షాప్ ఆఖరి రోజు జరిగిన ముగింపు కార్యక్రమం రాష్ట్ర కంటిన్జెంట్ లీడర్ అవార్డ్, బహుమతిను కూడా ముఖ్య అతిథుల చేతుల మీద అందుకోవడం జరిగినది.

కుక్కల బెడద నుండి కాపాడండి..

విశాల్లాంధ్ర-కలికిరి: కలికిరి మండలం పల్లవోలు పంచాయతీ గడిలో ఎంపీపీ స్కూల్ (ఉర్దూ) వదిలే సమయానికి కుక్కలు బుధవారం నాలుగో తరగతి విద్యార్థులు మీదకు అరుసుకుంటూ కరిసే సమయానికి బాబ్జాన్ అనే టైలర్ కాపాడి వాళ్లు ఇంటికి చేర్పించడం జరిగింది. ఈ విషయము సచివాలయం సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ వెంటనే తగిన చర్య తీసుకుని కుక్కల నివారణకు తగినచర్యలు తీసుకుంటారని గడి ప్రజలు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు ఆశిస్తున్నారు.

పుష్పగిరిలో జైనమత ఆనవాళ్లు...

విశాలాంధ్ర - వల్లూరు : మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలవబడే పుష్పగిరిలో 10వ శతాబ్దం నాటి జైన పాదుకలను రచయిత తవ్వ ఓబుల్ రెడ్డి గుర్తించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పుష్పగిరిలో వైష్ణవ, శైవ, షాక్తేయ, అగోర, కాపాలిక, మత శాఖలకు సంబంధించిన ఆలయాలకు చరిత్ర ఆనవాళ్లకు నిలయంగా ఉంటుంది. పదవ 13 వ శతాబ్దాల్లో కర్ణాటకలోని గుల్బర్గా సమీపంలోని మాన్యకేత రాజధానిగా కడప అనంతపురం ప్రాంతంలోని రే నాడు ములికినాడు ప్రాంతాలను పాలించిన రాష్ట్ర కూటకులు జైన్న హిందూ మతాన్ని పోషించారు. జిల్లాలోని దానవులపాడు లో లభించిన జైనమత ఆనవాళ్లు రాష్ట్ర పూట రాజైన మూడవ ఇంద్రుని కాలంనాటివిగా గుర్తించారు.

యల్లంరాజు చెరువు పరిసర ప్రాంతాలు పరిశీలన

విశాలాంధ్ర-చిట్వేలి: మొంథా తుఫాను ప్రభావం నేపథ్యంలో చిట్వేల్ మండలంలోని యల్లం రాజు చెరువు పరిసర ప్రాంతాలను ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ మరియు రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువులోకి వచ్చిన వరద నీటి స్థాయి, చెరువు బండల పరిస్థితి, కాలువ మరమ్మత్తులు వంటి అంశాలను స్థానిక నాయకులతో కలిసి సమీక్షించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వరద ఇంకా వస్తుంది అని, చెరువు బండలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఆదేశించారు. అలాగే గ్రామ ప్రజల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, శివప్రసాద్ రాజు, నాగేశ్వరరావు, మధు, పెంచలయ్య, మన్మధ, షేక్ రియాజ్, అవినాష్, సాయి, నాగేష్, యానాది రాజు, ఈశ్వరయ్య, నరసింహులు, సుధాకర్, పవన్ రాజు, సునీల్, రామకృష్ణ, ఈశ్వరయ్య, నాగరాజు, శివకుమార్ రాజు, గణేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-మైదుకూరు: రక్తదానం ప్రాణదానంతో సమానమని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ అన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం మైదుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మైదుకూరు డిఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడంతో మనకు తెలియకుం డానే ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్నామన్నారు. ఆపదలలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతు న్నారని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మైదుకూరు పట్టణ సీఐ రమణారెడ్డి, రూరల్ సిఐ శివ శంకర్, కాజీపేట సిఐ వంశీధర్, బద్వేల్ అర్బన్ సిఐ లింగప్ప, రూరల్ సీఐ కృష్ణయ్య, ఏ ఎస్ ఐ.చిరంజీవి ఎస్ ఐ .సుబ్బారావు, ఏఎస్ఐ రాంభూపాల్ రెడ్డి, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పులి సునీల్ కుమార్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని అపూర్వ కళ్యాణమండపం నందు మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్ భాషా, అన్నమయ్య జిల్లా పరిశీలకులు కే.సురేష్ బాబు, మైదుకూరు శాసనసభ్యులు పెద్దలు రఘురామిరెడ్డి ని సన్మానించిన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కష్టపడే ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రతి ఒక్కరికి పదవులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నాకు గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పదవిని ఇచ్చారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ఎప్పటికప్పుడు బయట పెడుతూ వైసిపి పార్టీ బలోపేతానికి ఒక సైనికుడిలా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యానాదయ,డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు బండి ప్రసాద్, కే బాబు, చెన్నయ్య, మహమ్మద్ షఫీ, త్యాగరాజు, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షుడు షఫీ, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు కంచుపాటి బాబు, మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, ఫయాజ్, అజయ్ తదితరులు ఉన్నారు.

నీలకంఠ నాయుడుకు న్యాయం చేస్తా..

ఆర్డీ డాక్టర్ రామ గిడ్డయ్య హామీ

విశాలాంధ్ర-కడప: కడప పాత రిమ్స్‌లోని ప్రాంతీయ వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామ గిడ్డయ్యను సీనియర్ అసిస్టెంట్ నీలకంఠ నాయుడు పదోన్నతి "హియరింగ్ హ్యాండీక్యాప్డ్" కోటా పై విడుదల చేసిన సీనియారిటీ లిస్ట్ లో కొత్తగా చేర్చిన ఉద్యోగుల పై అభ్యంతరం వ్యక్తం చేసిన వికలాంగుల యూనియన్ నాయకులుతో కలిసి రెప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రమోషన్ లిస్టులో హెచ్.హెచ్. కేటగిరీలో రిజర్వేషన్ కింద తన పేరు చూపించకుండా పలుమార్లు ఇబ్బంది పెట్టడం జరిగిందని, 2023-24 తన పేరుకు బదులు ప్రమోషన్ లిస్ట్‌లో లేని శ్రీధర్ అనే మరొకరి పేరు పెట్టి డిపిసి అప్రూవల్ కోసం పంపడం జరిగిందన్నారు. హెచ్‌హెచ్ కేటగిరీలో బేరా టెస్ట్ అనేది జీవోలో లేదు. కానీ బేరా టెస్టు ముందుకు తీసుకుని వచ్చి తనకు అన్యాయం చేస్తున్నారన్నారు. జీవో నెంబర్ 56 ప్రకారం తనకు 100 శాతం అర్హత ఉందన్నారు. గతంలో కూడా విజయలక్ష్మి అను ఆమె స్టాఫ్ నర్స్ నుండి డైరెక్ట్‌గా హెడ్ నర్సుకు ప్రమోటర్ అయిన విషయంలో కూడా చాలా మోసం జరిగింది. శ్రీధర్ సెలెక్షన్ లిస్టులో లేరని కోర్టుకు వేయడం జరిగింది. కాబట్టి ఇప్పుడు శ్రీధర్ సెలెక్షన్ లిస్టులో లేరని, ఆయనకు అర్హత లేదని కోర్టుకు వేయడం జరిగింది కాబట్టి ఇప్పుడు మరలా వర ప్రసాద్ అనే రుయా లో పనిచేయు సీనియర్ అసిస్టెంట్ ను హియరింగ్ హ్యాండీక్యాప్డ్ లిస్టులోకి తీసుకొని రావడం జరిగింది. ఈతతంగమంతా ఆఫీస్‌లో పని చేయు మహిళా సెక్షన్ సూపరింటెండెంట్ కను సన్నల్లో జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ విషయమై రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామ గిడ్డయ్యని కలిసినప్పుడు కోర్టు ఉత్తర్వులు వచ్చేంతవరకు హెచ్ హెచ్ కేటగిరి ని భర్తీ చేయను అని నీలకంఠ నాయుడుకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం నుండి వచ్చిన దివ్యాంగుల నాయకులు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు వసంత కుమార్, సహాయ కార్యదర్శి రాజేష్ కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు దొనస్వామి రూరల్ అధ్యక్షులు ఉద్దిప్ సింహ కుందుర్పి మండల అధ్యక్షులు వెంకటేష్ బెలుగుప్ప మండల అధ్యక్షులు మాబు, శంకర్, ఈశ్వర్ పాల్గొన్నారు.

వర్షం నీటి తొలగింపు పనులు వేగవంతం..

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని గ్రామాల వారీగా గత నాలుగు రోజుల నుండి మొంథా తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాత మిద్దెలలో నివాసం ఉన్నవాళ్లు జాగ్రత్తలు పాటించాలని మండల అధికారులు గత నాలుగు రోజుల నుండి గ్రామ ప్రజలకు హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. అందులో భాగంగానే సోమిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన సోమ పద్మావతి పాత మిద్దె కూలిపోవడంతో అప్రమత్తమైన ఇంటి యాజమాన్యం బయటికి రావడంతో ప్రమాదం తప్పింది. సమాచారం తెలుసుకున్న మండల అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి అక్కడికి చేరుకొని వారి వివరాలను సేకరించారు. అదేవిధంగా అధికారులు పర్యటించి చౌదరివారి పల్లె, పీసీపల్లె దారుల్లో వర్షపు నీరంతా రోడ్ల పైకి రావడం గమనించారు. గుండాపురం పాతూరులో కూడా నీరు వచ్చాయని ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా అధికారులు సూచించారు. అదేవిధంగా సోమిరెడ్డిపల్లెకి బ్రిడ్జి లేకపోవడంతో వర్షాలకు పూర్తిగా నీరు రోడ్డుపైకి రావడం రాకపోకలకు అంతరాయం కలిగాయి. దీప్తి స్కూల్ సమీపంలో వంకను కొంతమంది ఆక్రమించి ఇల్లు నిర్మాణాలు చేయడంతో వంక నీరుతా రోడ్డు మీదకి రావడంతో వాహనదారులు ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం తెలుసుకున్న మండల అధికారులు పోలీసులతో కలిసి యంత్రాలతో అక్రమ కట్టడాలను తొలగించి నీటిని తరలించారు. కేశపురం సమీపంలో మైదుకూరు పోరుమామిళ్ల మెయిన్ రహదారిలో వర్షపు నీరు రోడ్డు మీదకి రావడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడడంతో అధికారులతో పాటు టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, స్థానిక ముడమాల సర్పంచ్ వేమిరెడ్డి ముని రెడ్డి రాకపోకల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పాలనాధికారి నరసయ్య, ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో గంపా వెంకటసుబ్బయ్య, బ్రహ్మంగారిమఠం ఎస్ఐ శివప్రసాద్, వీఆర్వో సుధాకర్ రావు, సచివాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా శ్వేతా రెడ్డి

విశాలాంధ్ర-ఖాజీపేట: అఖిల భారత రెడ్డి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా జంగా శ్వేతా రెడ్డిని నియమించినట్లు శ్వేతా రెడ్డి తెలిపారు. బుధవారం ఖాజీపేటలో శ్వేతా రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో తనను రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలరెడ్డి లు తనను ఈ పదవిలో నియమించినందుకు ధన్యవాదములు తెలుపుచున్నాను అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉన్న రెడ్డి మహిళలకు, రెడ్డి జాతికి నా సాయి శక్తుల కృషి చేస్తానని, రెడ్డి అభివృద్ధి కొరకు మహిళల రక్షణ కొరకు సంక్షేమం కొరకు నా వంతు కృషి చేస్తానన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, రెడ్డి సంఘము లోని సోదర సోదరీ మణులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసారు.

ఆదినిమ్మాయపల్లి ఆనకట్టను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర-వల్లూరు: మెంథా తుఫాన్ ప్రభావంతో వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వల్లూరు మండల పరిధిలోని ఆది నిమ్మాయపల్లి ఆనకట్టను కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆనకట్టు ప్రస్తుత నీటిమట్టం, గేట్ల స్థితి, నిర్వహణ చర్యల గురించి విధి నిర్వహణలో ఉన్న అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మైలవరం డ్యాం నుండి పెన్నా నదికి నీటిని వదిలివేయడంతో ఆదినిమ్మాయపల్లి ఆనకట్టకు నీటి ప్రవాహం పెరగవచ్చని ఆర్డీవో తెలిపారు. అధికారులు ముందస్తుగా అప్రమత్తం గా ఉండాలని సూచించారు. అవసరమైతే తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత విభాగాలు సన్నద్ధంగా ఉండాలని ఆర్డీవో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, అధికారులు పాల్గొన్నారు.

చెరువులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే, ఆర్డీవో

విశాలాంధ్ర-బద్వేలు: మొంథా తుఫాన్ నేపథ్యంలో గోపవరం మండలంలోని సంద్రపల్లి చెరువును, సంగసముద్రం చెరువును పరిశీలించిన బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, గోపవరం, ఎస్సీ డీఈఈ, ఇరిగేషన్ మరియు తహశీల్దార్, గోపవరంలతో కలిసి గోపవరం మండలంలోని సంద్రపల్లి చెరువును, సంగసముద్రం చెరువును పరిశీలించారు. విజయమ్మ మాట్లాడుతూ చెరువుకు నీరు ఎక్కువ అవుతుండడంతో చెరువు తెగకుండా ఉండే దానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, బద్వేల్ మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, గోపవరం మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, మల్లెంకొండ దేవస్థాన చెర్మన్ మల్లెం కొండయ్య, రామసుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, సాలువ ఆదామ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-బద్వేలు: మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం బద్వేల్ మండలం గుండం రాజుపల్లె వద్ద ఇటీవల మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న సిపిఐ ఏరియా సమితి సహాయ కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ మాట్లాడుతూ. రైతులు ఒక ఎకరా పొలం పెట్టాలంటే దాదాపుగా 30 నుంచి 40 వేల రూపాయల వరకు ఖర్చు వస్తుందని తీరా పంట చేతికి వచ్చే సమయాన ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా చాలా ప్రాంతాలలో నీట మునిగిందని అలాంటి ప్రాంతాలను అధికారులు పర్యటించి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సుబ్బారెడ్డి, శీను, సిపిఐ నాయకులు వెంకటేష్, సుధాకర్, ప్రసాద్, రైతులు భీమయ్య నారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ సమ్మె తాత్కాలిక వాయిదా

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మున్సిపల్ కార్మికుల సమస్యలపై నవంబర్ 3 నుండి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ సమ్మె చేపట్టనున్నట్లు సమ్మె నోటీసును అక్టోబర్ 10న తమరికి అందజేశాము. సమ్మె సన్నాహకంలో భాగంగా అక్టోబర్ 13 నుండి దసరా వారి ఆందోళనల కార్యక్రమాల వివరాలను అందించాము. అందులో అక్టోబర్ 27వ తేదీన మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ కార్యాలయాల ముట్టడి, అక్టోబర్ 29, 30 తేదీలలో వడ్డేశ్వరం నందలి సి డి ఎం ఏ కార్యాలయం ఎదుట దీక్షలను చేపట్టనున్నట్లు తెలియజేశాము. అయితే ఒకవైపు రాష్ట్ర సి డి ఎం ఏ కార్యాలయం తరలింపు, మరోవైపు పై తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం మౌంథా తుఫాను ప్రకటించడం మూలంగా పై ఇబ్బందులను దృష్ట్యా ప్రజారోగ్యంలో కీలకమైన పారిశుద్ధ సేవలు అనివార్యం కనుక అక్టోబర్ 29 30 తేదీలలో జరపాల్సినటువంటి దీక్షలను మరియు నవంబర్ 3 నుండి చేపట్టదలచిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయుచున్నామని అలాగే తిరిగి మున్సిపల్ సమ్మె తేదీ నోటీసు ప్రస్తుత ఈ పరిస్థితి చక్కబడ్డాక త్వరలో తెలియజేస్తామని బుధవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు తెలిపారు.

కొత్త పోల్ పాతారు... పాత కనెక్షన్లు మరిచారు

ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ

విశాలాంధ్ర-చిట్వేలి: చిట్వేలి గ్రామంలో విద్యుత్ శాఖ ఆ అధికారి పనితీరు పట్ల ప్రజలు విసిగిపోతున్నారు. కాంట్రాక్టర్ తో కుమ్మక్కయి వారి పనితీరు ఇలా ఉందని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఇక మధ్యకాలంలో పాత విద్యుత్ స్తంభాలు ఇబ్బందికరంగా మారడంతో చిట్వేలి పట్టణంలో పలుచోట్ల కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చేశారు. కానీ వారి పనితీరు చేతివాటంలో మాత్రం జోరు తగ్గలేదు. మార్చిన కొత్త స్తంభానికి పాత కనెక్షన్లు తీసి కొత్త స్తంభానికి ఏర్పాటు చేయాల్సిన స్తంభాలు ఎన్నో ఉన్నాయి. ఆ శాఖకు సంబంధించిన అధికారికి మాత్రం ఇవన్నీ ఏమీ పట్టనట్లు కాంట్రాక్టర్ ఏది చెబితే అదే చేస్తాడు అధికారి చిట్వేలి పట్టణానికి ఉన్నది ఒక్క లైన్మెన్, అన్ని తానై చూడాలి లేకపోతే అంతే సంగతులు. చిట్వేలి గ్రామపంచాయతీ మేజర్ పంచాయతీగా సుమారు నాలుగువేల విద్యుత్ కనెక్షన్లు ఉన్నట్లు సమాచారం. కాంట్రాక్టర్ చేసే పని లైన్మెన్ చేయాలని కాంట్రాక్టర్ చేతులు దులుపుకునే పని చేస్తూ ఉంటారనేది విమర్శలు గుప్పుమంటున్నాయి. అవసరమైన కాడ చేయవలసిన పనులు వారు చేయరు. ఎందుకు చేయరు అని ప్రశ్నిస్తే పొంతన లేని మాటలు చెప్పడం ఆ అధికారి నైజం 9 సంవత్సరాల పాటు నాటుకుపోయిన అధికారి చెప్పిందే వేదం అన్నట్టుగా మారింది. ప్రస్తుతానికి పట్టణంలో పాత ఫోల్లుకున్న కనెక్షన్లు గందరగోళంగా ఉన్న ఒకవైపు వర్షాలు కురుస్తూ ఆ గంద్రగోళంగా ఉన్న స్తంభాల వద్ద వైర్లు షార్టేజ్ రావడం వంటి కారణాలవల్ల గృహాల వారు ఫ్యాన్లు ఫ్రిజ్జులు సంబంధిత కుటుంబ సభ్యులు వినియోగించే ఎలక్ట్రికల్ సామాన్లు దెబ్బతింటున్నాయి. ఒక్క కరెంటు స్తంభం నాటి సంవత్సరం దాటిన కనెక్షన్లు మాత్రం పాత స్తంభానికి ఉంటాయి అది కాంట్రాక్టరుకు సంబంధం లేదా అని అడిగే వారే లేకపోయారని అడిగిన వారిని లెక్కచేయకుండా వ్యవహరిస్తారన్న మాటలు వినపడుతున్నాయి. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు చొరవచూపి చిట్వేలి పట్టణంలో విద్యుత్ శాఖ వ్యవహరిస్తున్న తీరును గమనించి నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందేలా చూడాలని అధికారి కాంట్రాక్టు చేపడుతున్న పనులను గుర్తించి త్వరితగతిన ప్రజలు నష్టపోకుండా చూడాలని చిట్వేలి గ్రామ ప్రజలు ఉన్నత స్థాయి అధికారులను కోరుతున్నారు.

మంత్రితో పలు అభివృద్ధి విషయాలు చర్చించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: పట్టణంలోని స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ప్రొద్దుటూరు పట్టణం అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు గురించి చర్చించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యే కి దుశాలవ గజమాలతో ఘనంగా సత్కరించి, వారికి కావాల్సిన పనులను, సమస్యలను ముఖ్యమంత్రి తో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలఎకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పెన్నా వద్ద పటిష్టమైన బందోబస్తు

విశాలాంధ్ర-సిద్ధవటం: పెన్నా నదికి వరద నీరు భారీగా చేరుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు మండల కేంద్రమైన సిద్ధవటం పెన్నా నదిలో ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు పెన్నాలో నీటి జలాశయాలు పెరగడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. లోకాజ్వే సమీపాన ఉన్న రహదారిని జెసిబి యంత్రాలతో పూర్తిగా అడ్డుకట్ట వేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎస్ఐ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ పెన్నా నదిలో వరద మీరు భారీగా పెరిగాయని చేపలు పేటకు వెళ్లే జాలర్లు ఎవరు వెళ్లకూడదని చిన్న బ్రిడ్జిపై ఎవరు వెళ్లకుండా అడ్డుకట్ట వేశామని కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమాచారం తెలపాలని ఎస్సై మహమ్మద్ రఫీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమణయ్య కానిస్టేబుల్ రామ్ కుమార్ పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో టిడిపిలోకి భారీగా చేరికలు

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: బుధవారం మధ్యాహ్నం పట్టణంలోనే స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయం నందు సంబేపల్లి మండలం గురిగింజకుంట గ్రామ వైసీపీ సర్పంచ్ రఘునాథరెడ్డి మరియు 100 ఎకరాల రంగారెడ్డి మధుసూదన్ రెడ్డి కోటిరెడ్డిల ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు వైసీపీని వీడి గడచిన 16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను చూసి రాబోయే రోజులలో మరింత అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబేపల్లి మండలం నందు టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరే కొత్త వారిని కలుపుకొని మండలాన్ని మరియు గ్రామాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి మండల టిడిపి నాయకులు శివ ప్రసాద్ రెడ్డి, 100 ఏకర్స్ గోవర్ధన్ రెడ్డి మరియు మండల టిడిపి కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలం నుంచి దప్పేపల్లి గ్రామ వైసీపీ సర్పంచ్ కేశవప్ప మరియు పాలెం మాజీ ఎంపీటీసీ గంగయ్యల ఆధ్వర్యంలో 80 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపిలోకి చేరిక.. పట్టణంలోనే స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయం నందు లక్కిరెడ్డిపల్లె మండలం దప్పేపల్లి గ్రామ వైసీపీ సర్పంచ్ కేశవప్ప మరియు పాలెం మాజీ ఎంపీటీసీ గంగయ్య మండల టిడిపి నాయకులు మదనమోహన్ల ఆధ్వర్యంలో దాదాపు 80 కుటుంబాలు వైసీపీని వీడి గడచిన16 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను చూసి రాబోయే రోజులలో మరింత అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.పార్టీలో చేరిన వారందరికీ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి మండల టిడిపి యువ నాయకులు మదనమోహన్, సర్పంచ్ లక్ష్మీనారాయణ, కృష్ణమోహన్ రెడ్డి, పెద్దరెడ్డి యాదవ్, ఆనంద్, గంగయ్య, రమణ, వెంకటేశు, యోగాంజిల్ రెడ్డి, ఓబులేసు, ధన,నాగమల్లి నాయుడు, మురళి రెడ్డి మరియు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధి కొరకు విరాళం

విశాలాంధ్ర-సిద్దవటం: మండల కేంద్రమైన సిద్ధవటం పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బాల బ్రహ్మేశ్వర ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మాణ పనులు చేపడుతున్న సుబ్రహ్మణ్యం, వినాయక అయ్యప్ప స్వామి గుడి నిర్మాణ పనుల నిమిత్తమై నంద్యాల మండలం నందికొట్కూరు గ్రామ నివాసి శీలం చౌడేశ్వరమ్మ 10,116 నగదు విరాళం అందించారని ఆలయ నిర్వాహకులు అతి కారి సుబ్బరాయుడు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్దవటంలో బుధవారం మాట్లాడుతూ నందికొట్కూరు గ్రామానికి చెందిన భక్తురాలు శీలం చౌడేశ్వరి అయ్యప్ప స్వామి గుడి నిర్మాణ పనుల కోసం నగదు అందించిందని కొన్ని సామాజిక మార్గాలలో ఆలయ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు పోస్టింగ్ పెట్టడంతో స్పందించిన ఆమె ఆలయ అభివృద్ధి కొరకై సహాయం చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపడుతున్నాం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలో చిన్నపాటి వర్షం పడితే రోడ్ల పైన మురుగునీరు వచ్చి చేరుతోందని వర్షం వచ్చిన ప్రతిసారి ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను శాశ్వత పరిష్కారం చేపడుతున్నామని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం కడప నగరంలోని అప్సర సర్కిల్ పరిసర ప్రాంతాల్లో వర్షాల కారణంగా ప్రజలు ఎదుర్కొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం జరుగుతున్న పనులను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి స్వయంగా పరిశీలించారు. బుగ్గ వంక ప్రాంతంలోని షామీర్య బ్రిడ్జ్, జువెనైల్ హోమ్ సమీప ప్రాంతాల్లో వర్షపు నీటి ప్రవాహ పరిస్థితిని ప్రత్యక్షంగా సమీక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల వల్ల నీటి నిల్వలు తొలగి, ప్రజలకు ఇబ్బందులు తగ్గుతున్నాయని అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పనులను సమర్థంగా నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు ఈఈ ధనలక్ష్మి, ఏఈ నాగార్జున, మరియు సిబ్బందిని శ్రీనివాస రెడ్డి అభినందించి, శాలువాతో సన్మానించారు. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇటీవలి వర్షాలతో ఎదురైన ఇబ్బందులు పునరావృతం కాకుండా, కడప నగరంలో నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా మెరుగుపరిచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల వల్ల నీటి ప్రవాహం సజావుగా కొనసాగుతూ, ప్రజలకు ఇబ్బందులు తగ్గుతున్నాయని పేర్కొన్నారు.

ఆలయ ప్రహరీ గోడ పునర్నిర్మాణం కోసం వినతి



విశాలాంధ్ర-సుండుపల్లె: మండలంలోని పురాతన శివాలయం ప్రహరీ గోడ వర్షాల దెబ్బకు కూలిపోయింది. దీంతో బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అన్నమయ్య జిల్లా అధికారి విశ్వనాథం సూచనల మేరకు ఆలయ కార్యనిర్వాహక అధికారి కొండారెడ్డి వర్షానికి కూలిన గోడను,దెబ్బ తిన్న ప్రహరీని పరిశీలించారు. ఈ సందర్భంగా శివాలయ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయాలని ఆలయ కార్యనిర్వాహక అధికారి కొండారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి : ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-పొద్దుటూరు: మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి లేఖ రాసినట్లు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా గత నాలుగుకారణంగా గత 4 రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కంది, పత్తి, మినుము తదితర పంటలు పూర్తిగా నీట మునిగాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇంకా 15 రోజులు కూడా రైతుల పొలాలలో నీరు నిల్వ ఉంటుందని అన్నారు. మొంథా తుఫాన్ కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో నష్టం వాటిల్లిందని, కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, ఘంటసాల వెంకటేశ్వర్లు, వెంకటకొండయ్య, పల్లా శంకర్ నారాయణ, రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు నుండే క్యాసినో గ్యాంబ్లింగ్ : వైస్ చైర్మెన్ బంగారు రెడ్డి

విశాలాంధ్ర-పొద్దుటూరు: ప్రొద్దుటూరు నుండే క్యాసినో గ్యాంబ్లింగ్ కు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు నిర్వహిస్తున్నానని మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి ఆరోపించారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బంగారు రెడ్డి మాట్లాడుతూ పొద్దుటూరు కు చెందిన డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి ఈ నెల 23, 24,25వ తేదీలలో దాదాపు 352 మందిని ప్రొద్దుటూరు నుండి క్యాసినో ఆడటానికి గోవాకు తీసుకెళ్లాలని ఆరోపించారు. కడప నుండి హైదరాబాద్, హైదరాబాద్ నుండి గోవాకు ఫ్లైట్ ద్వారా తీసుకెళ్లాలని అన్నారు. క్యాసినో గ్యాంబ్లింగ్ కు వెళ్లి డబ్బులు పోగొట్టుకున్న వారే తప్ప గెలిచిన దాఖలాలు లేవని అక్కడికి వెళ్లి వచ్చిన వారే తెలిపారని అన్నారు. క్యాసినో ఆడించే వారి వెనుక ఎవరు ఉన్నారో ప్రొద్దుటూరు ప్రజలకు తెలియాలన్నారు.

డేటా నుండి తెలివైన పరిష్కారాలను రూపొందించడం"

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు "కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కంప్యూటింగ్: డేటా నుండి తెలివైన పరిష్కారాలను రూపొందించడం" అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దిగవీటి హరినాథ్ రెడ్డి, సీనియర్ ఎస్.ఎఫ్.సి.సి డెవలపర్, వాల్టెక్ ఇండియా సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డేటాను సమర్థవంతంగా వినియోగించుకుని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు క్లౌడ్ టెక్నాలజీల సహాయంతో స్మార్ట్ సొల్యూషన్‌లుగా మార్చడం ద్వారా సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. డేటా ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా కొత్త అవకాశాలు సృష్టించబడు తున్నాయన్నారు. భవిష్యత్తు ఉద్యోగాలు మరియు నైపుణ్యాల రూపురేఖలు ఈ సాంకేతికతలపై ఆధారపడతాయని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతలు ప్రపంచాన్ని ఎలా మారుస్తున్నాయో వివరించారు. పరిశ్రమలు, విద్యా రంగం, ఆరోగ్య, రవాణా, ఆర్థిక వ్యవస్థలలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ప్రస్తుత ఆకర్షణీయమైన కెరీర్ ఆప్షన్స్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, ఒకటిగా నిలుస్తోంది అని, వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడంలో భవిష్యత్తులో మనకు అవసరాలకు తగినట్లుగా సాంకేతికతను తీసుకురావడంలో క్లౌడ్ కంప్యూటింగ్ కీలక పాత్ర పోషిస్తోంది అని అన్నారు. అందుకే క్లౌడ్ కంప్యూటింగ్ నేర్చుకోవడం ద్వారా అపరిమితమైన ఉద్యోగావకాశాలు పొందొచ్చు అని, తాజాగా అమెజాన్ వెబ్, సర్వీసెస్ (%ూఔ%) కూడా క్లౌడ్ కంప్యూటింగ్ ప్రాముఖ్యత తో ట్రైనింగ్ ప్రోగ్రామ్ తీసుకొచ్చింది అని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, విభాగాధ్జిపతి డాక్టర్ ఆర్.కల్పన, కోఆర్డినేటర్ డాక్టర్ కే.చొక్కనాథన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మర్రిమాను కుంట చెరువు గండికి తక్షణ మరమ్మత్తులు

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరు మండలం మర్రిమానుకుంట నందు భారీ వర్షాల వల్ల మర్రిమానుకుంట చెరువుకు భారీ గండి పడటంతో చెరువు దగ్గరకు వచ్చి సహాయక చర్యలను పరిశీలించి తగు జాగ్రత్తలు చెప్పిన అట్లూరు ఎస్సై రామకృష్ణ. కొండూరు విఆర్ఓ దొరబాబు,అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ పార్టీ అధ్యక్షుడు బోవిల్ల. అమర్నాథరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజల అప్రమత్తం గా ఉండాలి అని కోరారు. సహాయక చర్యలను పరిశీలించిన వారిలో ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ బత్తల వెంకటసుబ్బయ్య, వేముల దిమ్మెల. వెంకటసుబ్బయ్య, వీఆర్ఏ శీను, బాణాల సంటయ్య, బాణాల సుబ్బరాయుడు,గ్రామస్తులు పాల్గొన్నారు .

టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింగల్ ను కలసిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

విశాలాంధ్ర- పీలేరు: నూతనంగా బాధ్యతలు చేపట్టినటీటీడీ ఈవో అనిల్ కుమార్ సింగల్ ను ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు (పీలేరు)డాక్టర్ బి. మునీంద్ర నాయక్, వి. రాజ్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈవో తో డీవీఎంసీ సభ్యులు పలు అంశాలను చర్చించడం జరిగిందని అందులో ముఖ్యంగా ప్రవేట్ వ్యక్తుల ఆధీనంలో నడుస్తున్న టీటీడీ కల్యాణ మండపాలను గతంలో లాగా టీటీడీ వారే కల్యాణ మండపాలను నడిపేందుకు కృషి చేయాలని అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఉచిత మెడికల్ క్యాంపులు టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించాలని, టీటీడీలో ఎస్సీ ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, టీటీడీలో అవుట్ సోర్సింగ్ విభాగంలో ఎస్సీ ,ఎస్టీలకు విభాగంలో ప్రాధానత ఇవ్వాలని , టీటీడీ నందు ఉన్న అన్ని షాపింగ్ కాంప్లెక్స్ లల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం షాపులు కేటాయించాలని, టీటీడీలో వివిధ శాఖల్లో పదవి విరమణ పొందాక ఖాళీలు ఏర్పడిన స్థానాలను వెంటనే భర్తీ చేసి ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు ఎక్కువ శాతం ఉద్యోగాలల్లో ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు చేపట్టాలని మరియు ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో దళిత, గిరిజన గోవిందం ఏర్పాటు చేయాలని కోరి వినతి పత్రం ఇవ్వడంతో తక్షణమే ఈవో గారు స్పందించి జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీరబ్రహ్మంకి సమీ క్షించి సంబంధిత అంశాలపై చర్య తీసుకోవాలని ఆదేశించారని వీరు తెలిపారు.

తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

వైఎస్ఆర్సిపి మండలనాయకుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర- అట్లూరు: అట్లూరు మండలంలోని కొండూరు గ్రామం బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, ఎస్టి కాలనీ, పాత కొండూరు ఎస్సీ కాలనీల కుచెందిన తుఫానుబాధితులనుఆదుకునేందుకు సుమారు 500 మంది బాధితులకు నిత్యావసరాల కిట్లను తరలించారు. బుధవారం కొండూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ మండల నాయకుడు కువైట్ ఎన్నారై దున్నుతుల రాజగోపాల్ రెడ్డి, బ్రదర్ బాలకృష్ణారెడ్డిలు తన నివాసం వద్ద నిత్యావసర కిట్లను తీసుకెళ్తున్న ప్రత్యేక వాహనాన్ని దున్నుతల రాజగోపాల్ రెడ్డి , కువైట్ ఎన్నారై వైఎస్ఆర్సిపి యువ నాయకుడుపల్లెం నర్సారెడ్డి,కలిసి జెండా ఊపి ప్రారంభించారు. రాజగోపాల్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తుఫాను బాధితులకు ఎండుమిర్చి, గోధుమపిండి, చింతపండు, ధనియాల ప్యాకెట్, కంది బేడలు, కారంపొడి, టమోటాలు, పచ్చిమిరపకాయలు, ఎర్రగడ్డలు తదితర నిత్యావసర సరుకులను ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీ లలోని నిరుపేదలకు పంపిణీ చేశారు. తుఫాను ప్రభావంతో నిరుపేద కూలీలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో బాధితులు సంతోషం వ్యక్తపరిచారు. అనంతరం దున్నుతల రాజగోపాల్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లెం వెంకట నర్సారెడ్డి, దున్నుతుల వంశీ కృష్ణారెడ్డి, బండి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సురక్ష ఎక్సైంజ్ యాప్‌తో నకిలీ మద్యాన్ని గుర్తించవచ్చు

పీలేరు ఎక్సైంజ్ ఆధ్వర్యంలో మద్యం షాపుల్లో తనిఖీలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ప్రోహిబేషన్ - ఎక్సైంజ్ శాఖ సీఐ. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్. ఐ. గుణశేఖర్ పట్టణంలోని పలు మద్యం షాపుల్లోతనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు సురక్ష ఎక్సైంజ్ యాప్" అనేది ఒక నిర్దిష్ట యాప్ కాదు, అయితే "సురక్ష" అనే పేరుతో వివిధ రకాల యాప్‌లు ఉన్నాయి, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో నకిలీ మద్యం గుర్తించడానికి ప్రభుత్వం ప్రారంభించిన "ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్ ఒకటి. ఇది మద్యం బాటిల్‌లోని బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా దాని ప్రామాణికతను నిర్ధారిస్తుందని తెలిపారు.ఏపీ ఎక్సైజ్ సురక్ష:ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన యాప్. నకిలీ మద్యం బాటిళ్లను గుర్తించడానికి ఈ యాప్ ఉపయోగపడుతుందన్నారు.యాప్ వినియోగదారులు మద్యం బాటిళ్లపై ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అవి అసలైనవా కాదో తెలుసుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సి హెచ్. గురువయ్య, ఎన్. యం. రత్నం, రెడ్డి శేఖర్, ఉమా మహేష్ పాల్గొన్నారు.

టిడిపి సీనియర్ లీడర్ బాబు రెడ్డికి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పీలేరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి టిడిపి ఆవిర్భావము నుంచి క్రియ శీలక సభ్యులు టిడిపి సీనియర్ నాయకులు కోటపల్లి బాబు రెడ్డి జన్మదిన వేడుకలు టిడిపి తెలుగు మండల యువత అధ్యక్షులు యువ కిశోరం స్పోర్ట్స్ మల్లీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి ఈ సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కోడలు నందు బాబు రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేసి సంబరాలు, బాణాసంచా కాల్చారు అలాగే అన్నదాన కార్యక్రమం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రేడ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు కొనసాగుతున్న పోలీసు దాడులు : ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర- మదనపల్లె : గంజాయి నిర్మూలనకు మదనపల్లె పోలీసుల దాడులు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సోమవారం మదనపల్లె రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు, మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. తాజాగా బుధవారం మదనపల్లె ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో గంజాయి విక్రయం కేసులో మరో ఇద్దరి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అరెస్టుకు సంబంధించి వన్ టౌన్ సిఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐ అన్సర్ భాషలు వివరాలను వెల్లడించారు. వారు మాట్లాడుతూ మదనపల్లె పట్టణం పట్టణం బసినికొండ అగ్గిపెట్టె కాలనీకి చెందిన విజయకుమార్ కురబలకోట మండలం కసాయి వీధి చెందిన మహమ్మద్ అనీఫ్ లు స్థానిక నక్కలదిన్నె తండా వద్ద ద్విచక్ర వాహనం లో వెళుతూ పోలీసులకు పట్టబడ్డారు. వారి వద్ద తనిఖీ చేయగా 1,800 గ్రాముల గంజాయి పట్టుబడింది. గంజాయిని బయటి వ్యక్తుల వద్ద కొనుగోలు చేసి విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. దీంతో నిందితులపై ఎన్ డి పి ఎస్ యాక్టు కింద కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామన్నారు.

స్వచ్ఛ జలం, పోషకాహారంతో ఆరోగ్యం

- వ్యాధుల దండు అప్రమత్తతే ముందు

విశాలాంధ్ర-సింహాద్రిపురం: ప్రస్తుత వానకాల సీజన్లో సీజనల్ వ్యాధుల యొక్క ప్రమాదం ఉంది. సాధారణ జ్వరంతోను జనం సతమతమవుతున్నారు ఇలా వ్యాధులు దండెత్తుతున్న నేపథ్యంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఖాజా మొహిద్దిన్ సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండొచ్చని ఆయన సూచించారు వ్యాయామం చేస్తూ స్వచ్ఛమైన జలం మెరుగైన పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. వాన కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన సూచనలు ఇలా..

క్లోరినేషన్ నీటిని తాగి తాగాలి

వాన కాలంలో క్లోరినేషన్ చేసిన నీటిని తాగాలి. మంచినీటి ట్యాంకులను పంచాయితీలు, పరిపాలికలు తరచూ శుభ్రం చేసేలా సంబంధిత సిబ్బందికి సూచనలు చేశాం, వర్షాలు కురిసినప్పుడు పైపులైన్ల లీకేజీ సమస్యలు ఉత్పనమవుతుంటాయి లీకేజీలతో పైపులలో మురుగునీరు కలిసి రోగాలు ప్రభలే వీలుంది ఈ పరిస్థితులలో శుద్ధి చేసిన నీటిని తాగేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి వేడి చేసి చల్లార్చిన తర్వాతే నీటిని తాగాలి.

వేడి ఆహారం తీసుకోవాలి

ఉదయం సాయంత్రం రెండు పూటలా ఎప్పటి కప్పుడు వండుకొని వేడిగా ఉన్న ఆహారాన్ని తినాలి. ఉదయం వండిన ఆహారాన్ని మరుస టి రోజు తినొద్దు. దీనివల్ల అనారోగ్య సమస్య లు తలెత్తే అవకాశం ఉంది. పండ్లను బాగా తినాలి, పండ్లను తీసుకోవడం మేలు.

ఇంటికి దూరంగా వ్యర్థాలు

నిలువ ఉండే నీటిలో దోమలు లార్వా వద్దు చెందే అవకాశం ఉంటుంది. తద్వారా మలేరియా ముప్పు పొంచి ఉంది. దీని దృష్టిలో ఉంచుకొని నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. తాగి పారేసిన కొబ్బరి బొండాలు, టైర్లు, కూలర్లు, పూల కుండీలు, పగిలిపోయిన కుండలు, ప్లాస్టిక్ గ్లాసులు, సీసాలు, తొట్లలో ఉండే నీటిని తొలగించాలి. ఇల్లా ఆవరణంలో ఉండే ఇలాంటి వ్యక్తపదా ర్థాలను దూరంగా తరలించాలి.

డ్రైడేతో మేలు

డెంగీ, మలేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పరిశ్రమ పరిశ్రమంగా ఉంచుకోవాలి దోమల నివారణ పిల్లలు ప్రతి వారం ట్రేడ్ అయిన పాటించాలి రాత్రి పడుకునే సమయాలలో తప్పకుండా దోమతెరలు వాడాలి.

ధ్వజారెడ్డిని సన్మానించిన సర్పంచులు

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి గల్ఫ్ దేశాలలో దిగ్విజయంగా కీలక పర్యటనలు పూర్తి చేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన ధ్వజారెడ్డికి మండల పరిషత్ కార్యాలయంలోని తమ ఛాంబర్‌లో బుధవారం సర్పంచులు, ఎంపిటిసిలు నాయని హరికృష్ణారెడ్డి, ఆనాల చంగల్ రెడ్డి,మల్లు అనిల్ రెడ్డి,బండారు మల్లిఖార్జున,నూక మహెశ్వర్ రెడ్డి,షఫీ తదితరులు పాల్గొని ధ్వజారెడ్డి కి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించి అబిమానాన్ని చాటుకున్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్లరూరల్: బద్వేల్ నియోజకవర్గంలో తుఫాన్ కారణంగా వేల ఎకరాల్లో పంటలు నష్టపోయాయి. రైతులు లక్షల్లో అప్పులు చేసి పంటలు వేసుకున్నా, వర్షం వల్ల అన్నీ నీటి పాలు అయ్యాయి. కాశినాయన మండలంలోని చిన్నాయపల్లె, కోడిగుడ్లపాడు గ్రామాల్లో నష్టపోయిన ఉల్లి రైతులను కలిసి వారి బాధలను స్వయంగా పరిశీలించి పరిస్థితులను తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు. ఈ సందర్భముగా వ్యవసాయ అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించి, వెంటనే ప్రభుత్వం సహాయం అందించాలని కోరటం జరిగినది. గతంలో జగన్ గారు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నేరుగా ఇన్సూరెన్స్ చెల్లింపులు మరియు అన్ని సౌకర్యాలు కల్పించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. తక్షణమే ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేయటం జరిగినది.

నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: భూపేష్

విశాలాంధ్ర-మైలవరం: జమ్మలమడుగు నియోజకవర్గంలోని 6మండలాలలో మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకెళ్లి రైతులను ఆదుకుంటామని జమ్మలమడుగుటీడీపి ఇంచార్జి భూపేష్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం జమ్మలమడుగు మండలంలోని ధర్మాపురం, గొరిగనూరు గ్రామాలలో తుఫాను కారణంగా దెబ్బతిన్న వరి పంటను అధికారులతో కలిసి భూపేష్ పరిశీలించారు. అనంతరం పెద్దముడియం మండలంలోని నెమ్మల దిన్నె గ్రామంలో తుఫాన్ వల్ల దెబ్బతిన్న గృహాలను, పంట పొలాలను పరిశీలించి నష్టపోయిన వారికీ పరిహారం అందేలా చూడాలని అధికారులను కోరారు. అలాగే రాజోలి ప్రాజెక్టు విషయంలో మునక ప్రాంత సమస్యల గురించి వీలైనంత తొందరలో ఎమ్మెల్యే ఆదితో కలిసి సీఎంకు వివరించి నష్ట పరిహారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పంట పొలాలను భూపేష్‌తో పాటు పరిశీలించిన వారిలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ మల్లికార్జున, పెద్దదండ్లురు సర్పంచ్ రామాంజనేయరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, విఘ్నేశ్వర రెడ్డి ఉన్నారు.

పంటల పరిశీలన

విశాలాంధ్ర-పోరుమామిళ్లరూరల్: బీజేపీ మండల అధ్యక్షుడు నారిసెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పంట నష్టపోయిన రైతులను పరామర్శించడం జరిగింది పోరుమామిళ్ల మండలం లోని టేకూరుపేట తిరువెంగళపురం ప్రజాసాహపేట కొండుగారిపల్లె గ్రామాల్లో మంతా తుఫాన్ వల్ల రైతులకు మొక్కజొన్న వరి మినుము పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి తడిసి మగ్గిపోయిన మొక్కజొన్నలను చూస్తే హృదయ విదారకంగా ఉంది కోతకు వచ్చిన వరి పంట పైన నీరు ప్రవహిస్తూ పంట పూర్తిగా మునిగిపోయింది పరామర్శించిన వారిలో బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు నారోజు రమణాచారి. మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి. మండల ఉపాధ్యక్షులు పోకల బ్రహ్మయ్య.కందుకూరు చెన్నయ్య. మండల కార్యదర్శి మోహన్ రెడ్డి.మాజీ మండల ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మహెూత్సవాల ఫ్లెక్సీలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-రాజంపేట: తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు వారి ఆధ్వర్యంలో మండలంలోని ఊటుకూరు గ్రామంలో నిర్వహించనున్న కార్తీకమాస మహెూత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీలను బుధవారం ఆవిష్కరించారు. జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ డాక్టర్ టి గోపి బాబు పర్యవేక్షణలో ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ, ఆలయ అర్చకులు ఫణిభూషణరావు, ఆలయ నిర్వాహకులు నాగా పృథ్వీపతి రెడ్డి, బాలరాజు సుబ్బరామరాజు, మూరి లక్ష్మీకర్ రెడ్డి, రాయపరాజు పెంచల రాజు తదితరులు భక్తకన్నప్ప ఆరాధించిన శివాలయంలో బుధవారం సాయంత్రం ఈ ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. గురువారం నుంచి వారం రోజులపాటు జరిగే ఈ కార్తీక మాస మహెూత్సవ ధార్మిక ఉపన్యాస కార్యక్రమాలలో భక్తాదులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ధార్మికోపన్యాసాలు, భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఆర్కే నగర్‌లో అధ్వానంగా రోడ్లు

- అభివృద్ధికి నోచుకోని ఆర్కే నగర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: 25 సంవత్సరాలుగా ఈ అభివృద్ధి పాలక ప్రభుత్వాలకు ఏమాత్రం పట్టడం లేదని, పోరాటాలతో నిర్మించుకున్న ప్రాంతం కనుకనే దీనిపైన సవతి ప్రేమ చూపుతున్నారని, ఓట్లు వేసిన ప్రజల రుణం తీర్చుకునే ఆలోచనే ఉంటే! తక్షణమే రోడ్లు, డ్రైనేజ్ కాలువలు నిర్మించాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. బుధవారం ఆర్‌సిపి ప్రతినిధుల బృందంతో ఆ ప్రాంతంలో పర్యటించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్కెనగర్‌లో నడవాలి అనుకునేవారు ముందుగా సర్కస్ లలో పనిచేసి రావాలని, ఈత కొట్టడం కూడా వచ్చి ఉండాలని, అలాంటి వారు మాత్రమే ఈ ప్రాంతంలో తిరగగలరని, సాధారణమైన మనుషులు, పిల్లలు, మహిళలు, ముసలివారు ఇంటి నుంచి బయటికి అడుగుపెట్టే పరిస్థితి లేదని, ఇళ్లల్లో కూడా నీరు చేరడంతో అక్కడ ఉండలేని పరిస్థితి నెలకొందని, గత మేయర్ సురేష్‌బాబు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతంలో అభివృద్ధి మాట దేవుడెరుగు! కనీస అవసరాలు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీటికి కుడా నోచుకోలేదని అన్నారు. కార్యక్రమంలో ఆర్‌సిపి నగర కార్యదర్శి వర్గ సభ్యులు, మడగలం ప్రసాద్, చాపల సుబ్బరాయుడు, లక్ష్మీదేవి, విజయ్‌కుమార్, చోటాపీర్, తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: వైసిపి అధినేత జగన్ పిలుపు మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి విశేష స్పందల లభిస్తోందని వైసిపి నాయకులు వెల్లడించారు. పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఆదేశాలతో వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి సమక్షం లో పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని మైత్రి లే అవుట్, జెండా మాను వీధి, యర్రగుడి పాలెం, దర్గా కాలనీ తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేదల వైద్యం, విద్యా కోసం కరోనా విపత్కర పరిస్థితులు ఎదురైనా కూడా లెక్కచేయకుండా దాదాపు 8500కోట్లతో 17మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే వాటిలో 11మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం తీసుకోవడం పేదల కడుపు కొట్టడమే అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమించుకునేలా ప్రజలంతా రోడ్లపైకి వచ్చి నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర నాయకులు చంద్రమౌళి,రసూల్ సంబంధిత వార్డ్ కౌన్సిలర్లు పురుషోత్తం, ఖాదర్ బాషా, గుల్జార్, కోఆప్షన్ చంద్రమౌళి, వైసీపీ నాయకులు మోటా రాజశేఖర్,కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, నూరుల్లా,కడియాల లక్ష్మి నారాయణ , హరి, మారుతి రెడ్డి, సురేంద్ర రెడ్డి, మోడం రఘునాథరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీరాములు, కమల్ భాష, వెంకటసుబ్బయ్య, రామకృష్ణ, రఘు రాములు తదితరులు పాల్గొన్నారు

జయమ్మకాలనీలో...

పట్టణంలోని జయమ్మకాలనీలో బుధవారం వైద్య కళాశాలలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి అధినేత జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని వైసిపి నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగపు అధ్యక్షుడు వెన్నపూస రామ్‌లక్ష్మణ్‌రెడ్డి, సుబ్బయ్య, షరీఫ్, రఫీ, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, గురమ్మా, పాల్గొన్నారు.

వంద శాతం విద్యార్థులకు ప్లేస్మెంట్లు రావాలి

- వైవియు విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్

విశాలాంధ్ర-కడప వైవీయూ: విద్యాలయంలో చదివే ప్రతి విద్యార్థి అత్యున్నత కంపెనీ లలో ప్లేస్మెంట్‌కి ఎంపికయ్యేలా వారిని తీర్చి దిద్దాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్ప ష్టం చేశారు. బుధవారం ఆయన తన చాం బర్లో ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య విజయ భారతి, సభ్యులు డాక్టర్ లలిత, డాక్టర్ గణేష్ నాయక్‌లతో సమావేశమయ్యారు. విద్యాలయంలో సంవత్సరాల వారీగా అవుతున్న విద్యార్థుల వివరాలను ఆయన తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి నైపుణ్యాల అవసరమో గుర్తించి అందుకు తగ్గ శిక్షణలు ఇచ్చేందుకు వనరుల గురించి ఒక ప్రణాళికను రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు ఇచ్చే అన్ని రకాల నైపుణ్యాలకు నిధులు వెచ్చిస్తామన్నారు. ఇక నుంచి జాతీయ ,ప్రపంచ స్థాయి కంపెనీలలో మన విద్యార్థులకు ఉద్యోగాలులభించాలన్నారు. ఎంబీఏ విభాగపు అధిపతి డాక్టర్ సరిత, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ కే శ్రీనివాస్ రావు లు వారి వారి శాఖలో వచ్చిన ప్లేస్మెంట్లను వివరించారు. డాక్టర్ హరినాథ్, అసోసియేట్ ప్రిన్సిపల్ డాక్టర్ రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.